Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 138, పేజీలు - 08
బుధవారం, ఆగస్టు 9, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కర్ణాటకలో అవినీతి కలకలం

- కర్ణాటక మంత్రిపై అవినీతి ఆరోపణలు
- అధికారులు గవర్నర్‌కు రాసినట్లు లేఖ వైరల్
- సీఐడీ దర్యాప్తుకు కర్ణాటక సీఎం ఆదేశాలు



బెంగుళూరు (ప్రశ్న న్యూస్) ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీపై అవినీతి అస్త్రం ప్రయోగించి విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ కూడా అవే ఆరోపణలు

6లో

## బాసర ఐఐటీలో విద్యార్థి ఆత్మహత్య

- మూడు నెలల వ్యవధిలో ముగ్గురు బలవన్మరణం



నిర్మల్ (ప్రశ్న న్యూస్) బాసర ఆర్జీయూకేటీలో మంగళవారం ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ మొదటి

6లో

# కేసీఆర్ బతికిందే కాంగ్రెస్ వల్ల

- లేదంటే అడుక్కు తినేవారు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సమాజం కోసం అహర్నిశలు పరితపించిన వ్యక్తి గద్దర్ అని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మరణ వార్త తెలిసినా అసెంబ్లీలో సీఎం కేసీఆర్ నివాళులు అర్పించలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్, కేటీఆర్ అసెంబ్లీని చిల్లర మల్లర రాజకీయాలకు వేదికగా మార్చారని అన్నారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరపడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ను కేసీఆర్, కేటీఆర్ అభ్యంతరకరంగా దూషించారని అన్నారు. అసెంబ్లీలో తండ్రీ కొడుకులు చర్చ మొత్తాన్ని రేవంత్ రెడ్డి చుట్టూనే తిప్పారని అన్నారు. తనను, కాంగ్రెస్ ను దూషించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

### అప్పట్లో చంద్రబాబు అనుచరుడిగా కేసీఆర్

టీడీపీలో తాను చంద్రబాబు నాయుడుకు శిష్యుడిని కాదు సహచరుడిని అన్నారు. ఎమ్మెల్సీగా గెలిచాకే నేను టీడీపీలో చేరాను. కానీ టీడీపీలో కేసీఆర్ ప్రస్థానం చంద్రబాబు అనుచరుడిగా మొదలైంది. నిలువ నీడ లేని కేసీఆర్ కు టీడీపీనే ఆధారం అయింది. తెలంగాణ పట్ల నా నిబద్ధత ఎప్పుడూ మారలేదు. తెలంగాణ సమస్యలపై ప్రశ్నించడంలో నేను ముందున్నా. కానీ, కేసీఆర్ చంద్రబాబుతో ఉన్నప్పుడు 610 జీవోపై తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతీసేలా వ్యవహరించారు. 1996లో 610 జీవోను, జోనల్ విధానం

6లో

## నెలాఖరులోపు బాధితులకు పంట నష్ట సాయం

- కోనసీమ జిల్లాలో సీఎం జగన్ పర్యటన
- వరద బాధితులకు పరామర్శ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటిస్తున్నారు. కూనలంకలో పర్యటిస్తున్న సీఎం వరద బాధితులను పరామర్శిస్తున్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడా గమనించాలని చెబుతున్నారు. అలాగే కష్ట సమయంలో సరైన సదుపాయాలు అందాయా లేదా అని పిలిచిన వెంటనే అధికారులు వచ్చారా లేదా

6లో

## 10 వేల మందికి మైనార్టీ బంధు

- ఈ నెల 16 నుంచి మైనార్టీలకు లక్ష ఆర్థిక సాయం
- ఆర్థిక శాఖకు కీలక ఆదేశాలు జారీ చేసిన మంత్రి హరీశ్ రావు
- మొదటి విడతలో 10 వేల మందికి చెక్కుల పంపిణీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తోన్న కేసీఆర్ సర్కార్ ఇటీవలే ప్రకటించిన మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పథకంలో భాగంగా

6లో



## మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తాను

- ఎప్పుడూ మందు పోయలేదు.. పైసలు పంచలేదన్న కేటీఆర్
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ బంధు చెక్కుల పంపిణీ
- కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను చెప్పి విపక్షాలను నిలదీయాలని సూచన



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) ప్రతిపక్షాలు ఓట్లు అడగడానికి వస్తే కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చెప్పి వారిని నిలదీయండి అని మంత్రి కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. 50 ఏళ్లు చేయలేని వారు ఇప్పుడేం చేస్తారని నిలదీయాలని కోరారు. ఓట్ల కోసం వచ్చినప్పుడు ప్రజలు చైతన్యం ప్రదర్శించాలని అన్నారు.సీఎం కేసీఆర్ పాలన సంక్షేమానికి

6లో

## ఆర్ 5 జోన్ ఇళ్లపై సుప్రీంకోర్టుకు ఏపీ సర్కార్

- హైకోర్టు తీర్పు సవాల్
- హైకోర్టు ఇచ్చిన స్టేపై సర్వోన్నత న్యాయస్థానంలో ప్రభుత్వం ఎస్ఎల్పీ దాఖలు
- పిటిషన్‌కు రిజిస్ట్రీ డైరీ నెంబర్‌ను కేటాయించిన సుప్రీంకోర్టు
- తమ వాదనలూ వినాలని కోరుతున్న రైతులు



అమరావతి / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) రాజధాని అమరావతిలో ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు

6లో

## ఆ గోతులతో నా నడుం విరిగిపోయింది

- నిర్వాసితుల్ని జగన్ ముంచేశారన్న చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన కార్యక్రమం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చేరింది. ఉమ్మడి జిల్లాలోని నీటి ప్రాజెక్టుల స్థితి, కొత్త ప్రాజెక్టుల పనులపై చంద్రబాబు మంగళవారం (ఆగస్టు 8) పవర్ పాయింట్

6లో

## బండి సంజయ్ ఆత్మీయ కలయిక వెనుక స్ట్రాటజీ.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ సికింద్రాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్‌లో రెండు రోజుల క్రితం ఏర్పాటు చేసిన కాపు, మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమ్మేళనానికి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సంజయ్‌ను సన్మానించారు. తనను ప్రోత్సహించిన వారికి, రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పడిన వారికి ఈ సందర్భంగా సంజయ్ ధన్యవాదాలు తెలిపారు.

### స్వార్థం, కుట్రా రాజకీయాలు

తెలంగాణలో ఏ కులం వారు కూడా సంతోషంగా లేరని బండి సంజయ్ పేర్కొన్నారు. స్వార్థ కుట్ర రాజకీయాల కోసం కులాలను అడ్డం పెట్టుకునే నాయకులు ఎక్కువగా ఉన్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కులంతో రాజకీయం చేయడం రాజకీయ నాయకుల లక్షణం కాదన్నారు. కుల సంఘాల పేరుతో రాజకీయం మంచిది కాదని సూచించారు.

6లో

## బంగ్లా ఈజ్ బ్యాక్

- అదే అధికారిక నివాసంలోకి రాహుల్ గాంధీ
- సుప్రీంకోర్టు తీర్పుతో రాహుల్ గాంధీకి ఊరట
- లోకసభ సభ్యత్వం పునరుద్ధరించిన స్పీకర్
- తుగ్లక్ రోడ్డులోని పాత బంగ్లాకు మళ్లీ కాంగ్రెస్ ఎంపీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మోదీ ఇంటి పేరుపై పరువు నష్టం కేసులో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంతో అనర్హత వేటు రద్దయింది. దీంతో తిరిగి

6లో

## డీకేశితో కలిసి ఢిల్లీకి షర్మిల

- కాంగ్రెస్‌తో విలీనంపై నేడో రేపో తుది ప్రకటన.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతూండటంతో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారిపోతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో విలీనం కోసం ఎదురు చూస్తున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఢిల్లీకి వెళ్తున్నారు. ఈ వ్యవహారాన్ని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ డీల్ చేస్తున్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల్ని ప్రియాంక

6లో

# నిజాంపేట్ సర్వేనెం. 103, 344లో ప్రభుత్వ భూములను కాపాడండి

**- బాచుపల్లి ఎమ్మార్వోకు సీపీఐ నేత శ్రీనివాస్ వినతి**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 103, 344లోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని, అందులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే తొలగించాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో మంగళవారం బాచుపల్లి తహశీల్దార్‌కు ఒక వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో ప్రవేట్ భూమి సర్వే నెంబర్లు వేసి తప్పుడు పత్రాలు సృష్టించి ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూములను యధేచ్ఛగా కబ్జా చేస్తున్నారని, ఇది బాచుపల్లి మండల వ్యాప్తంగా జరుగుతుందని ఆరోపించారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 103లోని సాయిబాబా ఆలయం ప్రక్కన వున్న ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారని, ఈ విషయమై మున్సిపల్, రెవెన్యూ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, అదేవిధంగా నిజాంపేట్ సర్వే నెంబర్ 344 లోని ప్రభుత్వ భూమిలో సైతం అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, అధికారులు వెంటనే ఈ అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించాలని, లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బాలుపీరు, మండల కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు ప్రసాద్, మల్లేష్, అశి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఎన్.ఎం.సీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) తామెదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిజాంపేట్ నగర పాలక సంస్థ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం ఎమ్మెల్యే కె.పి వివేకానంద్‌ను కొంపల్లిలోని క్యాంపు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఒక వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల్లో గత కొన్నేళ్లుగా స్వీపర్లు, కమాటిలు, ఎలక్ట్రీషియన్లు, పంప్ ఆపరేటర్లు, సూపర్ వైజర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు మొత్తం 464 సిబ్బంది పని చేస్తున్నారని, వీరందరికి వేతనాలు పెంచి రెగ్యులరైజ్ చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర సాధనలో ప్రభుత్వ ఉద్యోగుల కృషిని గుర్తించి రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని శాఖల ఉద్యోగుల వేతనాలను పెంచి వారి గౌరవానికి తగిన గుర్తింపునిచ్చారని, కరోనా లాంటి విపత్కరమైన పరిస్థితుల్లో మున్సిపల్ ఉద్యోగుల సేవలు మరువలేనివన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల కష్ట సుఖాలు తెలిసిన ముఖ్యమంత్రి అని, ఈ సమస్యను త్వరలోనే సంబంధిత రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాయి, సంతోష్, దుర్గేశ్, లక్ష్మణ్, విజయ్ ఇతర సిబ్బంది, నగర పాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన వ్యక్తి గద్దర్

**- బీజేపీ రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) ఏళ్ల తరబడి తెలంగాణకు జరుగుతున్న అన్యాయం పట్ల రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై యావత్ తెలంగాణ ప్రజలందరిలో తన రచనలు, ఆట పాటలతో ఉద్యమ జ్వాలను, స్ఫూర్తిని రేకెత్తించిన గొప్ప వ్యక్తి గద్దర్ అని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు దాసి నాగరాజు అన్నారు. గద్దర్ మృతి యావత్ తెలంగాణకు తీరని లోటన్నారు. మంగళవారం నిజాంపేట్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి దాసి నాగరాజుతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దాసి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్రలో మహోన్నతంగా జీవించి తన పాటల ద్వారా తెలంగాణ ఆకాంక్షను ప్రతి తెలంగాణ వాది గుండెల్లోకి తీసుకెళ్లిన ఉద్యమ కెరటం గద్దర్ అలియాస్ విఠల్ రావు అని, గద్దర్ తన సుదీర్ఘ జీవితాన్ని నిరాడంబరంగా గడిపారని, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కలమా... పోరు తెలంగాణమా.... అంటూ తన పాటలతో తెలంగాణ ప్రజలను ఉఁద్రూతతూగించి తెలంగాణ కాంక్షను నరనరాన ఇనుమడింపజేశారన్నారు. ఆయన రచించి పాడిన అనేక పాటల ద్వారా ప్రజలు ఉత్తేజితులై తెలంగాణ సాధన వైపు అడుగులు వేశారని గుర్తు చేశారు. భూటకపు ఎన్‌కౌంటర్ లకు వ్యతిరేకంగా పోరాడి అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి గద్దర్ అని, అన్ని రాజకీయ పార్టీల్లో గద్దర్‌కు అభిమానులు ఉన్నారని అలాంటి అరుదైన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తెలంగాణ సమాజం ఓ గొప్ప కళాకారుడిని కోల్పోయిందని, ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని దాసి నాగరాజు కోరుకున్నారు. గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు వినయ్, శివ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ సంస్మరణ సభ

**- పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**



శేరిలింగంపల్లి ( ప్రశ్న న్యూస్) ప్రజా యుద్ధ నౌక గాయకుడు విప్లవ వీరుడు గద్దర్ సంస్మరణ సభను మంగళవారం మియాపూర్ లోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల గొంతుకై తెలంగాణ ఉద్యమంలో తనదైన కీలక భూమిక పోషించిన గద్దర్ ఆకస్మిక మృతికి విచారం వ్యక్తం చేశారు. తన జీవితకాలం పీడిత వర్గాల చైతన్యానికి కాలికి గజ కట్టి ఆట పాటలతో తెలంగాణ వ్యాప్తంగా కాకుండా తెలుగు రాష్ట్రాలలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి లక్షల మందిని అభిమానులుగా మలుచుకున్న ఘనత గద్దర్ కే దక్కుతుందన్నారు. బండి వెనక బండి కట్టి ఆట మొదలు నువ్వెత్తుల తెలంగాణ ఉద్యమం ఎగసిపడుతున్న సమయంలో జై బోలో తెలంగాణలోని పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పాట వరకు గద్దర్ను తెలుగు ప్రజలు మర్చిపోలేరన్నారు. విప్లవ భావాలతో తూటాలకు ఎదురొడ్డి మరణించే వరకు ఆటపాటలతో పేద ప్రజల్లో చేర్చడం దింపారని జీవితమంతా ఉద్యమాలలో విప్లవాలతో పేద ప్రజల కష్టాలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చేలా కృషి చేశారన్నారు. వారికి సముచిత గౌరవాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారుల లాంఛనాలతో వారి అంతిమ సంస్కారాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున శర్మ, గంగారం సంగారెడ్డి, నిమ్మల శేఖర్ గౌడ్, శంకర్ నాయక్,తెప్ప బాలరాజ్, సలీం, సిల్వర్ మనీష్, కృష్ణ గౌడ్, సాయన్న, అంజాద్, మురళి, కాకర్ల అరుణ, పూజా, పద్మ, మోహిని ,సత్యరెడ్డి, శంకర్రావు, రమణ, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేత జ్ఞానేంద్ర ప్రసాద్ ప్రథమ వర్ధంతి

**- నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) దివంగత నేత ముల్ల జ్ఞానేంద్ర ప్రసాద్ ప్రథమ వర్ధంతిని మియాపూర్ లోని ఆల్విన్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, హాజరయ్యారు.జ్ఞానేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేగురాలని కోరుతూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ సేవా భారతి విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ గడ్డుకాలంలో భారతీయ జనతా పార్టీని భుజస్కంధాలపై వేసుకొని నిరంతరం పార్టీ కోసం శ్రమిస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ మంచి గుర్తింపు వచ్చే సమయంలో కాలం కాటు వేసి కానరాని లోకానికి జ్ఞానేంద్ర ప్రసాద్ వెళ్లిపోయారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతరెడ్డి, ఎల్లేష్,రాధాకృష్ణ యాదవ్, హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు మాణిక్ రావు ,రవి గౌడ్, ఆకుల లక్ష్మణ్ ,పృధ్వి గౌడ్, గణేష్ ముదిరాజ్ ,అశోక్, శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణారెడ్డి, విద్యా కల్పన గౌడ్, జగన్ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు

# వాకాడులోని స్మశానవాటికులను పరిశీలిస్తున్న

**- గూడూరు ఆర్టీవో కిరణ్ కుమార్**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) వాకాడు లోని హిందూ స్మశాన వాటికను, క్రైస్తవుల స్మశాన వాటికను , అంగనవాడి కేంద్రాలను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పరిశీలించారు. మంగళవారం మండల కేంద్రమైన వాకాడుకు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ రావడంతో వాకాడు ఉపసర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ దామోదర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు, ఇరువురు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. వాకాడు లో ఉన్న హిందూ, క్రైస్తవుల సమాధులు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, క్రైస్తవుల సమాధిలోని జంగిల్స్ తో పాటు, ప్రభుత్వ నిధులతో బోర్లు, సమాధి ల బయట ఉన్న ప్రహరీ ఇరువైపులా పార్కింగ్కు చేయిస్తానని ఆర్డిఓ తెలిపారు,

అదేవిధంగా ఇందు స్మశానిక వాటిక ఉన్న స్వర్ణముఖి ఎత్తయిన ఒడ్డున షెల్టరు, మెట్లు,వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. అదే విధంగా క్రైస్తవులకు స్మశానా వాటిక సరిపోనందున దగ్గర్లో ప్రభుత్వ స్థలమును ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాను అన్నారు, అంగనవాడి కేంద్రాలు త్వరలో పూర్తిస్థాయిలో చేపట్టడం జరుగుతుందన్నారు. కోటా వాకాడు చిట్టమూరు మండలాల్లో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పనితీరును ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపీనాథ్, తాసిల్దార్ నరసింహారావు, డిప్యూటీ తాసిల్దార్ సారంగపాణి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి, సర్పంచ్ అనిల్ కుమార్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,వాకాడుదేవాలయాల కమిటీ చైర్మన్ గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డి, క్రైస్తవుల నాయకుడు వేము దినకర్ బాబు, ఆర్ ఐ సెల్వరాజ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కామిరెడ్డి సత్య నారా యణరెడ్డికి వైసీపీ నేత గుడ్ల వెంకట్ రెడ్డి సన్మానం



ఓజిలి ( ప్రశ్న న్యూస్) నెల్లూరు జిల్లా కేంద్ర సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్య నారా యణరెడ్డి ఉత్తమ ప్రతిభ కన బరచడంతో డిసిసిబి ఇన్ సౌత్ కోస్ట్ రీజియన్ పురస్కా రాన్ని అందుకోవడంతో ఓజిల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళ వారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఓజిలి మండలం భట్లకను పురు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడ్ల వెంకటరెడ్డి ఘనంగా శాలువాలు పూల మాలలతో సన్మా నించారు. ముఖ్యమంత్రి వైయస్ జగ న్మోహన్ రెడ్డి చేతుల మీదు గా కామిరెడ్డి సత్య నారాయ ణరెడ్డి పురస్కారం అందుకో వడంసంతోషకరమన్నారు. కేంద్ర సహకార బ్యాంక్ అభి వృద్ధి చెందడంతో పలువురు సత్యనారాయణ రెడ్డిని అభి నందనలు తెలియజేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల 34వ రోజు సమ్మెకు మద్దతుగా గద్దలపల్లిగ్రామ సర్పంచ్ బుద్యార్థి రవి



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మున్సిపల్ పరిధిలోని గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు తొంబూరపు సుజాత తిరుపతి ఎంపీటీసీ గ్రామఉపసర్పంచ్ పసునుటి రాజేందర్ కట్టెకొల సమ్మయ్య వార్డ్ మెంబర్. దార్గుల సంజీవ్.వార్డ్ వార్డుమెంబెర్. కాసుసుజాత మహేష్ వార్డుమెంబెర్. కూర్మశెట్టి విజయసతిష్ వార్డుమెంబెర్.గంగుల నరేష్. వార్డుమెంబెర్ .తొంబురపు మధుకర్ వార్డుమెంబెర్ కొయ్యల దేవేందర్ వార్డుమెంబెర్ .అక్కపాక సమతసదయ్య వార్డుమెంబెర్ గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యమ నిధి గా 7000రూపాయలు విరాళం ఇచ్చినరు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ ఉద్యోగ కార్మికులు అధ్యక్షుడు అశోక్.పసునూటి సంతోష్ .కొయ్యల రాజేష్.అన్ని గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు గుబ్బల వెంకటేష్ మిట్ట శ్రీనివాస్ ఐలి రవి పొట్ల రవి నవీన్ శ్రీనివాస్ రమేష్ కొయ్యల రాజేష్ అడవి సోమనపల్లి మల్లమ్మ . లింగయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తిరుమలగిరి మండలానికి నూతన ఎంఆర్వో అశోక్ కుమార్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ జిల్లాలో రెండు డివిజన్ పరిధిలో ఎమ్మార్వో స్థాన చలనాలకు ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నతాధికారులు సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో మారేడుపల్లి ,తిరుమలగిరి నూతనంగా బాధ్యతలు స్వీకరించని ఎమ్మార్వో అధికారిలు తిరుమలగిరి మండలానికి చెందిన ఎమ్మార్వో హసీనా బేగం సంగారెడ్డి మండలానికి బదిలీ కాక , అక్కడినుంచి వచ్చిన ఎమ్మార్వో అశోక్ కుమార్ తిరుమలగిరి మండలంలో బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ జాగృతి కంటోన్మెంట్ మహిళా అధ్యక్షురాలు నాగినేని సరిత మర్యాదపూర్వకంగా తిరుమలగిరి ఎమ్మార్వో ని కలిసి శాలువాతో సన్మానించారు అలాగే అభినందనలు తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ ముక్కు సూటి వ్యవహారంతో ,నిజాయితీ నిష్పక్షికంగా వ్యవహరిస్తూ మండలంలో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించి నిర్ణయాలు తీసుకుంటారని విశ్వసనీయ సమాచారం ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించి కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలు జాప్యంలో అసలు ఉపేక్షించరని అవసరమైతే సిబ్బందిని మందలిస్తూ సమస్యలకు చెక్కు పెడుతూ మండల పౌరులకి సకాలంలో ధ్రువపత్రాలు అందేటట్లుగా చర్యలు తీసుకుంటారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కంటోన్మెంట్ మహిళా అధ్యక్షురాలు నాగినేని సరిత, బిఆర్ఎస్ సీనియర్ నాయకు డు మోహన్,మహేష్,సందీప్, కెవిన్, అను, సుధీర్, శ్రావణ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను కలిసిన

**- తెలుగుదేశం పార్టీ యువ నాయకులు హరి కృష్ణ**



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ను గూడూరు పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులుమామూడూరు. హరి కృష్ణ మంగళవారం మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గూడూరు నియోజకవర్గ కి తెలుగు దేశం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికైన సందర్భంగా ఆయన కు శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యే గా పాశం సునీల్ కుమార్ గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం. గూడూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన తెలిపారు.

## సంపాదకీయం

# చీతా ప్రాజెక్టుకు అడ్డంకులు...

ప్రాజెక్టు చీతా అంశంపై కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఊరటనిచ్చింది. భారత్ లో చీతాలను తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించేందుకు ఎలాంటి కారణం లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సుప్రీంకోర్టు సమర్థించింది. కునో నేషనల్ పార్క్‌లో చీతాల మనుగడ సాధ్యమేనా?.. ప్రాజెక్ట్ చీతాను కేంద్రం ప్రారంభించినప్పుడు చాలామంది మేధావులు వ్యక్తం వేసిన ప్రశ్న ఇది. అయితే.. కేంద్రం ఈ ప్రాజెక్టును సవాల్‌గా తీసుకుంది. ప్రతిష్టాత్మకంగా దాదాపు వంద కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోంది. సౌతాఫ్రికా, నమీబియా నుంచి భారత్‌కు రప్పించిన 20 చీతాలను నెలల పాటు పర్యవేక్షించి.. కునోలోకి వదిలింది. కానీ, అంతా సవ్యంగా సాగిపోతుందనుకున్న సమయంలో.. నెల వ్యవధిలోనే రెండు చీతాలు కన్నుమూశాయి. ఆ రెండూ ఇన్‌ఫెక్షన్‌లతోనే కన్నుమూశాయన్న అటవీ అధికారులు ప్రకటించారు. అయితే ఈ పరిస్థితిపై సౌతాఫ్రికా అటవీ శాఖ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యాఖ్యలపైనే కునో అధికారులు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు.నమీబియా, దక్షిణాఫ్రికా దేశాల నుంచి తీసుకొచ్చిన 20 చీతా లాల్లో ఆరు చీతాలతో పాటు మూడు కూనలు మృతి చెందాయి. దీనిపై దాఖలైన పిటిషన్ పై విచారణ చేపట్టిన న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వ చర్యలను సమర్థిస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేసింది.1952 తర్వాత భారత్ లో చీతాలు అంతరించిపోయినట్లు ప్రకటించిన తర్వాత సెప్టెంబర్లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టు చీతా ను ప్రారంభించింది. ఇందులో భాగంగా రెండు విడతల్లో నమీబియా, దక్షిణాఫ్రికా దేశాల నుండి 20 చీతా లను భారత్ కు తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే నమీబియా నుంచి తీసుకొచ్చిన సాశా అనే ఆడ చీతా మార్చి 27న దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన ఉదయ్ అనే మగ చీతా ఏప్రిల్ 23న మృతి చెందాయి. దక్షిణాఫ్రికా నుంచి తీసుకొచ్చిన చీతా ల్లో ఒకటైన ఆడ చీతా దక్ష మే 9న మృతి చెందింది. అదే నెలలో జ్వాలా అనే చీతా కు పుట్టిన నాలుగు కోణాల్లో మూడు చనిపోయాయి. ఈ నెలలో మూడు మరణాలతో కలిపి మొత్తం వీటి మరణాల సంఖ్య 9 కి చేరింది.మరోవైపు చీతా ల కదలికలను గుర్తించేందుకు వాటి మెడలో వేసిన రేడియో కాలర్ల వల్లే అవి మృతి చెందుతున్నాయని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఇటీవల వాటిని కూడా తొలగించారు. అయినా ఇటీవల మరో చీతా ప్రాణాలు కోల్పోవడంతో సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో వీటి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందంటూ కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు న్యాయస్థానం చీతా లను భారత్ లో తిరిగి ప్రవేశపెట్టేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను న్యాయస్థానం సమర్థించింది. అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణుల సూచనలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది.ప్రాజెక్టు చీతా కు సంబంధించి తీవ్ర కసరత్తు చేశామని, ప్రతి ఏటా 12-14 చీతా లను దేశానికి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రచించామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఈ మేరకు ఆయా దేశాలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకున్నట్లు సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం వివరించింది. కొన్ని సమస్యలు వస్తున్న మాట వాస్తవమేనని, అయితే వాటన్నింటినీ అదిగమించేందుకు ప్రయత్నిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. వాటితో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రస్తుతం చీతా లు మృతి చెందుతున్న పరిణామాల మధ్య కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు.సౌతాఫ్రికా ఫారెస్ట్, ఫిషరీస్, ఎన్విరాన్‌మెంట్ విభాగం మధ్యప్రదేశ్ కునో నేషనల్ పార్క్‌లో సంభవించిన చీతాల మరణంపై స్పందించారు. ఈ ప్రాజెక్టును చేపట్టినప్పుడే.. మరణాలను తాము ఊహించామని వారంటున్నారు. అందుకు వాతావరణ మార్పులే ప్రధాన కారణంగా భావించవచ్చని చెబుతున్నారు. ప్రాజెక్ట్ చీతాలో భాగంగా.. నమీబియా, సౌతాఫ్రికా నుంచి భారత్ చీతాలను తెప్పించుకుంది. ఆ రీలొకేటింగ్ టైంలోనే మేం ఈ పరిస్థితిని అంచనా వేశాం. సాధారణంగా వాతావరణ మార్పులను ఒక్కోసారి అవి తట్టుకోలేవు. విపరీతమైన మార్పుల కారణంగానే అవి చనిపోవచ్చు. అలా కునోలో చీతాల మరణాలు మేం ఊహించినవే అని తెలిపారు. అయితే ఏదైనా జబ్బు పడి అవి చనిపోతున్నాయా?, సాధారణ ఇన్‌ఫెక్షన్‌లతోనే చనిపోతున్నాయా? అనేద ఇంకా తేలాల్సి ఉంది. భారత్ చేపట్టిన ప్రాజెక్ట్ చీతా.. ఒక రిస్కీ ఆపరేషన్. పైగా ప్రస్తుతం అది ఇంకా క్రిటికల్ ఫేజ్‌కు చేరుకుంది. ఎందుకంటే చీతాలు ఇప్పుడు పరిమిత ప్రాంతంలో లేవు. అవి సంచరించే సరిహద్దులు పెరిగిపోయాయి. కాబట్టి, ఎప్పటికప్పుడు వాటి ఆరోగ్యం గురించి పర్యవేక్షించడం వాటి సంరక్షకులకు కష్టతరంగా మారొచ్చు. అదే విధంగా వాటికి అయ్యే గాయాల్ని కూడా పర్యవేక్షించడం కష్టమే అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సౌతాఫ్రికాలో చీతాలను భారీ ఎన్‌క్లోజర్‌లో ఉంచుతారు. రోజుకు రెండుసార్లు వాటిని పరిశీలిస్తారు. ఒకవేళ అడవిలో ఉంటే.. బృందాలు వాటిని అనుసరిస్తూ ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తుంటాయి. కానీ, కునో ప్రాంతం ఫెన్సింగ్ రక్షిత ప్రాంతం కాదు. అంతేకాదు.. చీతాలకు పోటీగా చిరుతలు, తోడేళ్లు, ఎలుగు బంట్లు, హైనాలు సంచరిస్తుంటాయి. వాటి నుంచి కూడా ముప్పు పొంచి ఉండొచ్చు. వివిధ రకాల వాతావరణాల్లో వివిధ రకాల జంతువులను పరిరక్షించడం అతి పెద్ద సవాల్. చీతాల సంరక్షణ మరింత సంక్లిష్టంతో కూడుకున్నది. ఆవాసానికి అలవాటుపడితేనే అవి మనుగడ సాగించగలవని, అప్పటి వరకు వాటిని దగ్గరగా పర్యవేక్షించడమే మంచిదని కునో అధికారులకు సౌతాఫ్రికా అటవీ అధికారులు సూచిస్తున్నారు.

# ముప్పు ముంగిట వన్యప్రాణులు



వన్యప్రాణులు ముప్పు ముంగిట మనుగడ సాగిస్తున్నాయి. వాటికి సహజ ఆవాసాలైన అడవులను స్వార్థపరులైన మనుషులు ఆక్రమించుకుంటూ ఉండటంతో అవి ఆవాసాన్నే కాదు, అర్ధంతరంగా ఆయువునూ కోల్పోతున్నాయి. గడచిన యాభయ్యేళ్ల కాలంలో భూమ్మీద మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. ఇదే కాలంలో వన్యప్రాణుల జనాభా మూడింట రెండు వంతులకు పైగా తగ్గిపోయింది. కొన్ని జాతుల వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగైపోయాయి. ఇంకొన్ని అంతరించిపోయే దశలోకి చేరుకున్నాయి. ఇదే రీతిలో వన్యప్రాణులు మరింతగా కనుమరుగైతే, పర్యావరణ సమతుల్యత దారుణంగా దెబ్బతిని, ఆ పరిస్థితి మనుషుల మనుగడకే ముప్పుగా మారే ప్రమాదం లేకపోలేదు.

వన్యప్రాణుల మనుగడకు సంబంధించి ఇటీవల విడుదలైన 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' నివేదిక ఆందోళన కలిగించేదిగా ఉంది. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) ఇంటర్నేషనల్, జువాలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ సహకారంతో 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్'%--%2020 తన నివేదికను రూపొందించింది. భూగోళంపై నివసించే సమస్త వన్యప్రాణులనూ ఇందులో లెక్కలోకి తీసుకోకపోయినా, వెన్నెముక గల 4000 వేల వన్యజంతువుల జాతులను పరిగణనలోకి తీసుకుంది. వీటి సంఖ్య 1970 నాటితో పోల్చితే 2016 నాటికి సగటున 68 శాతం మేరకు తగ్గిపోయింది. వ్యవసాయ విస్తరణ, అడవుల నరికివేత పెరగడం వల్లనే ఈ పరిస్థితి తలెత్తినట్లు 'లివింగ్ ప్లానెట్ ఇండెక్స్' వెల్లడించింది. కోట్లాది సంవత్సరాలుగా భూమిపై మనుగడ సాగిస్తున్న వన్యజీవులు కేవలం అర్ధశతాబ్ది వ్యవధిలోనే ఈ స్థాయిలో తగ్గిపోవడమంటే, ఈ పరిణామాన్ని రెప్పపాటు కాలంలో సంభవించిన మార్పుగా పరిగణించాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జనరల్ మార్కో లాంబెర్టిని అభిప్రాయపడ్డారు.

**బార్బరీ లయన్, బాక్ట్రియన్ ఒంటె**

**ఎందుకు ఈ పరిస్థితి..?** గడచిన అర్ధశతాబ్ది కాలం లోనే వన్యప్రాణుల సంఖ్య ఇంత దారుణంగా తగ్గిపోవడానికి కారణాలు చాలానే ఉన్నాయి. ఇదే కాలంలో మనుషుల జనాభా రెట్టింపును మించి పెరిగింది. మనుషుల వినిమయం అంతకు మించి పెరిగింది. డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇంటర్నేషనల్ చెబుతున్న ప్రకారం%--% భూమికి గల తన సహజ వనరుల పునరుత్పాదక శక్తితో పోలిస్తే, 1970 సంవత్సరానికి ముందు వరకు మానవుల పర్యావరణ అడుగుజాడలు తక్కువగానే ఉండేవి. అందువల్ల మనుషులు అటవీ సంపదను వాడుకుంటూ వచ్చినా, అప్పట్లో అంతగా ఇబ్బంది ఉండేది కాదు. ఇప్పుడైతే మనుషులు భూమికి గల సహజ వనరుల పునరుత్పాదన సామర్థ్యానికి మించి ఒకటిన్నర రెట్లు ఎక్కువగా సహజ వనరులను ఇష్టానుసారం వాడేసుకుంటున్నారు.

గడచిన యాభై ఏళ్లలో భారీగా పెరిగిన పరిశ్రమలు అడవులను, గడ్డిభూములను వ్యవసాయ క్షేత్రాలుగా మార్చేయడం గణనీయంగా పెరిగింది. దీనికి తోడు పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యం, తరచుగా అడవుల్లో చెలరేగుతున్న కార్చిచ్చులు వన్యప్రాణులను వేగంగా హరించేస్తున్నాయి. ప్రస్తుతం భూమిపైనున్న స్థలభాగంలో మూడోవంతు, మంచినీటి వనరుల్లో నాలుగింట మూడువంతులు కేవలం ఆహార ఉత్పాదన కోసమే వినియోగమవుతున్నాయి. మనుషులు మనుగడ సాగిస్తున్న భూమిపై ఈ పరిస్థితి ఉంటే, సముద్రాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. సముద్రాల్లోని మత్స్యవనరులను మనుషులు వినియోగించుకోవాల్సిన దాని కంటే 75 శాతం అదనంగా వినియోగించుకుంటున్నారు.

**కరీబియన్ మాంక్ సీల్, టాస్మానియన్ టైగర్**

కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణం భూమిపైనున్న వన్యప్రాణులు కొన్ని ప్రాంతాల్లో మరింత వేగంగా కనుమరుగైపోతున్నాయి. ముఖ్యంగా మధ్య అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. ఈ ప్రాంతాల్లో గడచిన యాభై ఏళ్లలో వన్యప్రాణుల సంఖ్య ఏకంగా 94 శాతం మేరకు తగ్గిపోయింది. ఇలాంటి పరిణామం కచ్చితంగా మన ప్రపంచంపై ప్రభావం చూపుతుందని లాంబెర్టిని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న నలభై స్వచ్ఛంద సంస్థలు, విద్యా పరిశోధన సంస్థలు వేర్వేరుగా జరిపిన అధ్యయనాల్లోని సమాచారాన్ని క్రోడీకరించుకుని, 'లివింగ్ ప్లానెట్' తన నివేదికలోని సమాచారాన్ని సవరించుకుని, ఇటీవలే దానిని విడుదల చేసింది.ఈ నివేదికను 'ద నేచర్' జర్నల్ ప్రచురించింది. ఇందులో వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలన్నీ తక్షణమే చేపట్టవలసిన చర్యలను కూడా సూచించింది. "ఈ పరిస్థితిపై మనం తక్షణమే స్పందించాలి. జీవ వైవిధ్యం నాశనమవుతున్న వేగంతో పోల్చుకుంటే, ప్రభుత్వాలు చేపడుతున్న చర్యల వల్ల మొదలైన జీవ వైవిధ్య పునరుద్ధరణ వేగం చాలా తక్కువగా ఉంటోంది. ఇక ఏమాత్రం జాప్యం చేసినా మానవాళి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. జీవ వైవిధ్యాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలంటే కొన్ని దశాబ్దాల కాలం పట్టవచ్చు" అని 'లివింగ్ ప్లానెట్' అధ్యయనంలో పాల్గొన్న పరిశోధకుడు డేవిడ్ లీక్లీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

**వేటాడి చంపేస్తున్నారు** అరుదైన వన్యప్రాణులను సైతం వేటగాళ్లు వేటాడి చంపేస్తున్నారు. ఇదివరకటితో పోలిస్తే, మాంసం కోసం వన్యప్రాణుల వేట గత యాభయ్యేళ్లలో గణనీయంగా పెరిగింది. సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అంచనా ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల టన్నుల వన్యప్రాణుల మాంసం అక్రమ మార్కెట్లకు తరలుతోంది. కేవలం బ్రెజిల్‌లోని అమెజాన్ అడవుల నుంచి 2 వేల కోట్ల డాలర్ల (రూ.1.47 లక్షల కోట్లు) విలువ చేసే వన్యప్రాణుల మాంసం ఇతర దేశాలకు అక్రమంగా ఎగుమతి అవుతోంది. వ్యక్తిగత లగేజీల్లో దాచి ఇలా తరలిస్తుండగా పారిస్ ఎయిర్‌పోర్టులో ఏటా పట్టుబడే వన్యప్రాణుల మాంసం 260 టన్నుల వరకు ఉంటోంది. ఇక మిగిలిన అంతర్జాతీయ విమానాశ్రయాలకు, నౌకాశ్రయాలకు చేరుతున్న మాంసం ఏ పరిమాణంలో ఉంటుందో ఊహించుకోవాల్సిందే!

**ఇవి ఇప్పటికే అంతరించాయి** అడవుల నరికివేత, కార్చిచ్చులు, కాలుష్యం, వేట తదితర కారణాల వల్ల ఇప్పటికే చాలా వన్యప్రాణులు పూర్తిగా కనుమరుగై పోయాయి. గడచిన వందేళ్లలో దాదాపు 500 జాతులకు చెందిన జంతువులు, పక్షులు అంతరించిపోయాయి. గోల్డెన్ టోడ్ (బంగారు వన్నె కప్ప), రామచిలుకల జాతికి చెందిన కరోలినా పారాకీట్, కోడి జాతికి చెందిన హీత్ హెన్, కంగారు తరహా జాతికి చెందిన టాస్మానియన్ టైగర్, పెద్దపులుల్లో ఒక జాతి అయిన కాస్పియన్ టైగర్, కరీబియన్ మాంక్ సీల్, ఖడ్గమృగం జాతికి చెందిన వెస్టర్న్ బ్లాక్ రినో, పింటా ఐలాండ్ తాబేలు, సింహాల జాతిలో అరుదైన బార్బరీ లయన్, షోంబర్క్ జింకలు వంటివి గత వందేళ్లలోనే ఉనికిలో లేకుండా పోయాయి.

**క్లౌడెడ్ చిరుతపులి, పంగోలిన్** భారత్‌లో వన్యప్రాణుల పరిస్థితిగడచిన శతాబ్ద కాలంలో మన భారత్‌లో కూడా కొన్ని జంతువులు పూర్తిగా కనుమరుగైపోయాయి. వాటిలో చిరుత జాతికి చెందిన ఇండియన్ చీతా, అడవి దున్నల జాతికి చెందిన ఇండియన్ అరోక్, సుమత్రా ఖడ్గమృగాలు, శివాతెరియం (దీనిని శివుడి వాహనంగా భావించేవారు) వంటి భారీ జంతువులు సైతం అంతరించిపోయాయి. భారత్‌లో నెలకొన్న పరిస్థితులు వన్యప్రాణుల మనుగడకు నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నాయి. వన్యప్రాణుల పరిరక్షణ కోసం ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల పరిరక్షణ చట్టాన్ని అమలులోకి తెచ్చినా, మాంసం కోసం, జంతు శరీర భాగాల కోసం వన్యప్రాణుల వేట జరుగుతూనే ఉంది.చట్ట ప్రకారం వన్యప్రాణుల వేట, తరలింపు వంటి చర్యలను శిక్షార్హమైన నేరాలుగా పరిగణిస్తున్నా, వేటగాళ్లు వీటిని బేఖాతరు చేస్తూ, యధేచ్ఛగా వన్యప్రాణులకు ముప్పు తెచ్చిపెడుతున్నారు. జీవవైవిధ్యం గల దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలోని 6.5 శాతం వన్యప్రాణులు భారత్‌లోనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గల స్తన్యజీవుల్లో 7.6 శాతం, పక్షిజాతుల్లో 12.6 శాతం భారత్‌లో కనిపిస్తాయి. భారత్‌లో ఎక్కువగా వేటగాళ్ల బారిన పడుతున్న వాటిలో పెద్దపులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, నక్షత్ర తాబేళ్లు వంటివి ఉంటున్నాయి.చర్మం కోసం, పంజా, గోర్లు, ఇతర శరీర భాగాల కోసం వేటగాళ్లు పెద్దపులులను వేటాడుతున్నారు. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పెద్దపులి శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉంది. దంతాల కోసం ఏనుగులను, కొమ్ముల కోసం ఖడ్గమృగాలను పొట్టన పెట్టుకుంటున్నారు.

వీటిని గృహాలంకరణలుగా వాడటంపై రకరకాల నమ్మకాలు ప్రచారం ఉండటంతో వీటికీ గిరాకీ ఎక్కువగానే ఉంటోంది. ఫెంగ్‌షుయి నమ్మకాల కారణంగా కొన్ని దేశాల్లో నక్షత్ర తాబేళ్లను పెంచుకుంటున్నారు. సాధారణంగా వీటిని సజీవంగానే విదేశాలకు తరలిస్తుంటారు చైనా, మలేసియా, ఇండోనేసియా వంటి దేశాల్లో పులులు, ఖడ్గమృగాల శరీర భాగాలకు విపరీతమైన గిరాకీ ఉండటంతో అక్రమ మార్గాల గుండా వీటిని తరలిస్తున్నారు. ఇదివరకటి కాలంలో అడవి జంతువుల వేట కోసం వేటగాళ్లు ఉచ్చులు, మామూలు తుపాకులు ఎక్కువగా వాడేవారు. ఇటీవలి కాలంలో భారీ జంతువులను వేటాడటానికి అధునాతనమైన తుపాకులతో పాటు కొందరు పశువైద్యులు జంతువులకు శస్త్రచికిత్సలు చేసేటప్పుడు వాడే మత్తుమందులు, విషం సైతం వినియోగించి, జంతువులను మట్టుబెడుతున్నారని 'ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ ది కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) వెల్లడించింది. భారతీయ ఖడ్గమృగాలు (ఇండియన్ రినో) ఒకప్పుడు పాకిస్తాన్, భారత్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ భూభాగాల్లో విరివిగా కనిపించేవి. ప్రస్తుతం వాటి సంఖ్య 2,500 లోపే ఉండటంతో అతి అరుదుగా మాత్రమే కనిపిస్తున్నాయి

# ప్రీమెచ్యూర్ డెలివరీ.. ప్రమాద కారకాలు, నివారణ

గర్భధారణ.. ప్రతి మహిళ తన జీవితకాలంలో నెరవేర్చుకునే ఒక కలలాంటిది. గర్భం దాల్చగానే మహిళల శరీరంలో ఎన్నో మార్పులు సంభవిస్తుంటాయి. అందుకని మామూలు సమయాల్లో కంటే గర్భం వచ్చిన వేళల్లో చాలా అప్రమత్తంగా ఉండాలి. మంచి పోషకాహారాలను తినడంతోపాటు చిన్న వ్యాయామాలను అలవర్చుకోవాలి. ఎంత ఆరోగ్యంగా ఉన్న మహిళల్ని వేధిస్తున్న సమస్య ప్రీమెచ్యూర్ డెలివరీ. నెలలు నిండకుండానే శిశువులకు జననం ఇవ్వడం. ప్రిమెచ్యూర్ డెలివరీ రిస్క్‌లు చాలా ఉంటాయి. అందుకని వాటి గురించి, వాటిని ఎలా నివారించవచ్చో అవగాహన పెంచుకుంటే.. పండంటి బిడ్డకు జన్మనిచ్చి ఆరోగ్యంగా ఉండొచ్చు. గర్భం దాల్చిన 37 వ వారం పూర్తికాక ముందే శిశువుకు జన్మనిస్తే దాన్ని ప్రీమెచ్యూర్ డెలివరీగా పిలుస్తారు. ప్రతి పది మందిలో ఒకరు ప్రెగ్నెన్సీకి ముందే జన్మిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. దీని కారణంగా మన దేశంలో ఏటా 10 లక్షల మంది శిశువులు చనిపోతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. నెలలు నిండకుండానే జన్మనిచ్చే శిశువుల్లో తక్కువ బరువుతో పాటు వినికిడి, దంత, దృష్టి సమస్యలు, బలహీనత వంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకని గర్భిణి తన గురించి చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. ప్రీమెచ్యూర్ డెలివరీ కావడానికి ముఖ్యమైన కారణాల్లో ఇన్‌ఫెక్షన్ ఒకటి. అలాగే అధిక రక్తపోటు, ప్రీ-ఎక్లాంప్సియా, గర్భాశయ ద్వారం వదులుగా ఉండటం, గర్భాశయం ఆకృతుల్లో లోపాలు లేదా శిశువులో లోపాలు ఉండటం వంటివి కూడా కారణమవుతుంటాయి. గర్భిణీలు అధికంగా బరువు ఉండటం కూడా ఒక కారణంగా చెప్తుంటారు నిపుణులు. ఐవీఎఫ్ ఎంచుకోవడం : ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) ద్వారా గర్భం ధరించడం అనేది అకాల డెలివరీ ప్రధాన కారణాలలో ఒకటి.బ్యాక్-టు-బ్యాక్ ప్రెగ్నెన్సీ : కనీసం ఆరు నెలల పాటు సిఫార్సు చేయబడిన గ్యాప్ లేకుండా బ్యాక్-టు-బ్యాక్ ప్రెగ్నెన్సీలు కూడా అకాల డెలివరీకి దారితీయవచ్చు.ఎక్కువసార్లు గర్భం: కవలలు లేదా ముగ్గురు శిశువులతో గర్భం దాల్చడం వల్ల కూడా అకాల డెలివరీ ప్రమాదాన్ని పెంచుతుంది.గర్భాశయం, మావి సంబంధ సమస్యలు: గర్భాశయం, లేదా మావికి సంబంధించిన సమస్యలను సరైన సమయంలో నిర్వహించని పక్షంలో కూడా అకాల డెలివరీకి దారితీసే అవకాశం ఉంటుంది.జెస్టేషనల్ డయాబెటీస్, హైపర్‌టెన్షన్: గర్భధారణ సమయంలో జెస్టేషనల్ డయాబెటీస్, హైపర్‌టెన్షన్ కూడా శిశువు అకాల పుట్టుకకు కారణం కావచ్చు.గర్భిణీల్లో బరువు : గర్భిణీలు స్థూలకాయంతో లేదా తక్కువ బరువుతో ఉంటే అకాల డెలివరీ జరిగే అవకాశాలు ఉంటాయి.ధూమపానం: గర్భిణీలు ధూమపానం లేదా హుక్కా లేదా పైపు వంటి ఏ రూపంలోనైనా పొగాకును ఉపయోగించినట్లయితే ప్రీమెచ్యూర్ ప్రెగ్నెన్సీకి గురయ్యే ప్రమాదం ఉన్నది. వాయు కాలుష్యం, సీసం, రేడియేషన్, రసాయనాలకు గురికావడం కూడా అకాల డెలివరీకి దారితీస్తుంది.ఆల్కహాల్, డ్రగ్స్ : గర్భిణీల్లో ఆల్కహాల్ తాగడం, డ్రగ్స్ తీసుకునే అలవాటు ఉన్నవారిలో ప్రీమెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.ఒత్తిడి: తల్లి, బిడ్డ ఇద్దరికీ ఒత్తిడి హానికరం. వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితం కారణంగా వచ్చే ఒత్తిడి అకాల డెలివరీ వెనుక ప్రమాద కారకంగా ఉంటుంది.లైంగిక సంక్రమణ వ్యాధులు: గర్భాశయం, మూత్రనాళం లేదా యోనికి సంబంధించిన లైంగిక సంక్రమణ



వ్యాధుల వల్ల కూడా అకాల ప్రసవానికి కారణం కావచ్చు.

**నివారణ ఇలా..!** తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, చిక్కుళ్ళు వంటి సమతుల్య ఆహారం తీసుకోవాలి. ప్రాసెస్ చేసిన, నూనెతో తయారు చేసిన ఆహారాలను తినకుండా దూరం పెట్టాలి. పొగాకు, డ్రగ్స్, మద్యపానాన్ని పూర్తిగా వదిలివేయాలి. నిపుణుల మార్గదర్శకత్వంలో ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.గర్భిణీలు తగినంత బరువు కలిగి ఉండేలా చూసుకోవాలి. బాగా నిద్రపోవడంతోపాటు కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. యోగా, ధ్యానం వంటి విశ్రాంతి పద్ధతులను అలవర్చుకోవాలి. గర్భధారణ ప్రారంభంలో

# గిరి పుత్రికలు అండగా.. ఆర్డీవో ఉండుగా

**- గిరిజనులు అందరిలా ఆదరింపబడాలి - గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్**

**- ఆపదలో ఆపద్బాంధవుడు - అభాగ్యులకు ఆపన్నహస్తం**

**- కష్టాలు తెలుసుకొని మరీ స్పందించే గుణం - ఎక్కడున్నా.. సమస్య ఏదైనా వెంటనే పరిష్కారం - ఎంతో మందికి సాయం - పేదల హృదయాల్లో చెరగని ముద్ర**

**- నిస్సాయులకు ఆర్డీవో చేయూత**



నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) ఆపదలో ఉన్నాం.. ఆదుకోండి..! అని అభ్యర్థిస్తే సా యం చేసేవారు కొందరైతే కష్టాల్లో ఉన్నారని తెలిస్తే చా లు అలాంటి అభాగ్యులకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యం నింపుతున్నారు . గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్.తనకు నేరుగా సమస్య విన్నవించినా.. లేదా సామాజిక మాధ్యమాల్లో ఆయన దృష్టికి వెళ్లినా తక్షణం స్పందిస్తూ భరోసా కల్పిస్తున్నారు. గూడూరు నియోజకవర్గం నుంచి ఎక్కడి నుంచైనా ఆపదలో ఉన్న నిరుపేదలకు, పేద విద్యార్థులకు,సాయం చేస్తున్నారు. ఇక నలుగురికి ఉపయోగపడే మంచిపని చేయాలని పరితపించే ఆయన ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుదుతున్నారు. గిరి పుత్రికలకు బాసటగా తాను ఉన్నానంటూ పిల్లలు ఆధార్ కార్డు లేని పిల్లలను గుర్తించి ఆధార్ కార్డులు నమోదు చేయించి సంక్షేమ పథకాలు అంగనవారికి ఆధార్ కార్డు తో పాటు ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించి వారి అభివృద్ధికి బాసటగా వెలుగులు నింపుతు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ముందుకు వెళు తున్నారు. గిరిజనలు అంటేనే విద్యకు దూరంగా అడవి బిడ్డలుగా గిరి పుత్రులుగా పేరు. వారి అభివృద్ధికి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ద్వారా గిరిజనులకు బడ్జెట్లో కోట్లాది రూపాయలు కేటాయిస్తున్న పూర్తిస్థాయిలో గిరిజనులు తమ పిల్లలను చదువుకు దూరంగా సంక్షేమ పథకాలకు ఆమడ దూరంలో వెనుకంజలో ఉన్నారని వారి అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే లక్ష్యంతో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ముందుకు వెళుతున్నారు. సమాజంలో వెనుకబాటు తనానికి కులమే కారణమని ఆ కులాన్ని రూపుమాపేందుకు చదువే వజ్రాయుధమని ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకుంటూ పిల్లల చదువులకు బాటలు వేసినప్పుడే సమాజంలో అందరిలా అభివృద్ధి చెంది గుర్తింపు పొందుతారని ఆయన అభిప్రాయపడ్డారు. చదువుల కోసం గిరిజన పిల్లల చదువుల కోసం ప్రభుత్వం ఏకలవ్య మోడల్ గిరిజన బాలురు బాలికల పాఠశాలలు సంక్షేమ హాస్టల్ మండలానికి ఒకటి మంజూరు చేసిన ఇంకా గిరిజనుల్లో చైతన్యం రాకపోవడం బాధాకరమని గిరిజన కుటుంబాలకు బాసటగా నిలవాలంటే వారు నివాసముంటున్న ప్రాంతాలలో ప్రతి అధికారి పల్లె నిద్ర చేసి వారి ఆర్థిక స్థితిగతులను నమోద చేసుకుని సాగు చేసుకోవడానికి భూమి నేరుగా సంక్షేమ పథకాలు అందించడం పిల్లలను బడి మానేసిన పిల్లలను ఎప్పటికప్పుడు పాఠశాలలలో చేర్పించడం పాఠశాల దూరంగా ఉన్న ప్రాంతాలలో అక్కడే ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసి అందుకు ఉపాధ్యాయులను నియమించి భోజన వసతి కల్పించి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్య ద్వారానే వారి సమస్యలకు చెక్ పెట్టవచ్చని ఆర్డిఓ పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు పోవాలంటే గిరిజనులు పిల్లలను పాఠశాలలకు పంపినప్పుడే చదువులకు ప్రభుత్వం తన వంతు సహాయ సహకారాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి ఆర్థిక పరిపుష్టిఅభివృద్ధికి దోహదం చేస్తాయని గిరిజనులు కూడా మనుషులేనని వారిని చిన్న చూపు చూడడం తగదని ఈగిరి పుత్రుల నుంచే అందరూ మహానుభావులు మేధావులు ఉన్నత విద్యావంతులై ఉన్నత శిఖరాలను అధిరోహించారని కారు చీకట్లను కాంతి రేఖలుగా మలిచారని పిల్లల ఆలనా పాలనతో పాటు చదువు తొలి మెట్టని అంగన్వాడి కేంద్రాల స్థాయి నుంచి పాఠశాల ఉన్నత పాఠశాల కళాశాలలు స్థాయి వరకు ప్రభుత్వం అందరికీ విద్యా సమాన అవకాశాలు ర తొలి రిజర్వేషన్లు రాజ్యాంగంలో గిరిజన పుత్రులకే తొలి రిజర్వేషన్ కేటాయించి విద్యా ఉద్యోగ సామాజిక రాజకీయ రంగాలలో తొలి ప్రాధాన్యం కల్పించిందని ఆర్డీవో గుర్తు చేశారు. అధికారులు విద్యావంతులు వచ్చింద సంస్థలు ఎనుక పద్ద గిరిజన ప్రాంతాలను స్వచ్ఛంద సంస్థల సేవా కార్యక్రమాలు అవసరమైతే గిరిజన గ్రామాలను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి బాటలు వేసినప్పుడు వారి కళ్ళల్లో వెలుగులు చెప్పిన వాళ్ళు అవుతారని నింపిన వాళ్ళవుతావని మానవతా దృక్పథంతో అభివృద్ధి చెందిన మానవతావాదులు గిరిజనులఅభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆర్డీవో కోరారు.నేటి సమాజంలో ఏదైనా సంఘటన జరిగితే మనకు ఎందుకులే అని చూసుకొని వెళ్లే పరిస్థితిలో నిరుపేదలకు, అభాగ్యులకు , పేద విద్యార్థులకుఆపన్న హస్తం అందిస్తూ అందరి కడుపు నిండా అన్నం పెడుతూ తన వంతు సహాయ సహకారాలను అందిస్తూ గూడూరు నియోజకవర్గ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్. సమాజం మనకు ఎంతో ఇచ్చింది. మనం కూడా ఆపదలో ఉన్న వారికీ మనవంతు సహాయ సహకారాలను అందించాలనే ఉద్దేశంతో ఎంతో మంది పేద విద్యార్థులకు, నిరుపేదలకు, అభాగ్యులకు నిస్సహాయుల ఆకలి తీర్చుతున్న గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పై ప్రత్యేక కథనం..లాభం లేనిదే ఏమిచెయ్యని ఈ రోజుల్లో సొంత డబ్బు లతో ప్రజలకు ఏదైనా చెయ్యాలి అని పరితపించే వ్యక్తి గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్. ఆయన సొంత నిధులతో హిందూ ముస్లిం, క్రైస్తవులు అందరూ ఒకటే నే అనే నినాదంతో ఆయన సొంత నిధులతో కోట మండలంలోని కోట గ్రామంలో స్మశాన వాటికను సొంత నిధులతో జంగల్ క్లీనింగ్ చేసి కోట అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆనాడు హామీ నిచ్చి పలువురి మన్ననలు పొందారు. తాజాగా తన సొంత ప్రజల సౌకర్యం కొరకు స్మశాన వాటిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు ఇప్పుడు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ చేస్తున్న సేవలను ప్రత్యేకంగా ప్రజలు అభినందిస్తున్నారు.పేదలకు సాయం చేయడం ,ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం గూడూరు ఆర్డీవో నైజం. కష్టం వచ్చిందంటే అంటే చాలు అక్కున చేర్చుకొని వారి సాధక బాధలు తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించడం ఆయన నైజం. కష్టాలలో పాలుపంచుకోవడం సేవాభావంతో ముందుకెళ్లి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం ప్రజాసేవకే గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అంకితం చేస్తున్న తన సంపాదనలో కొంత పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న సేవ మూర్తి గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్. సమాజంలో పేదరికం ఆకలి, చావులు, నిరుద్యోగం, ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలు ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఆర్థిక సమస్యలు తిండి గింజలు లేని వారు ఎంతోమంది అభాగ్యులు ఆకలితో అలమటిస్తూ ఉంటారు .ఆపేదలను అక్కున చేర్చుకుని పేదల పాలిట సంజీవనిల నిలుస్తున్నారు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్. పేద విద్యార్థులకు,నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, ఇలాంటి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. ఇప్పుడున్న

## ఎల్లమ్మ తల్లి ఆలయా అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి తులసాని శ్రీనివాస్ యాదవ్





సనత్నగర్ (ప్రశ్న న్యూస్) బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో దాతల సహకారంతో చేపట్టిన అభివృద్ధి పనులను సహచర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎనిమిది లక్షల వ్యయంతో ఎల్లమ్మ తల్లి ఆలయంలో రాజగోపురం ద్వారానికి గల రాగి తొడుగులపై బంగారు పాలిష్ మూడు లక్షల వ్యయంతో టేక్ తో చేయించిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయానికి ద్వారానికి రాగి రేకులతో ఉన్న బంగారు పాలిష్, రూపాయలు రెండు లక్షల 75 వేల వ్యయంతో ఇంకా టికెట్ వెండింగ్ మిషన్,రెండు ఐదువేల లీటర్ల సంవత్సరం కలిగిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అమీర్పేట్ బిజెపి కార్పొరేటర్ సరళ,ఈవో నాగరాజు,ఎల్లమ్మ తల్లి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సరాఫ్ సంతోష్, యాదగిరి యాదవ్ ,ప్రభు గౌడ్, సురేష్ గౌడ్, కూతురు నరసింహ, ఆంజనేయులు యాదవ్, పుష్పలత, అనిల్,యాదగిరి గుప్త, గౌతమ్ రెడ్డి,రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ ఆలయంలో కొత్త ఈవో గా నాగరాజు



సనత్నగర్ (ప్రశ్న న్యూస్)ప్రముఖ బల్కంపేట్ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఈవోగా కుంట నాగరాజు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఈవో కుంట నాగరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సరాఫ్ సంతోష్, యాదగిరి యాదవ్, ప్రభు గౌడ్, సురేష్ గౌడ్, కూతురు నరసింహ, ఆంజనేయులు యాదవ్, పుష్పలత, అనిల్, యాదగిరి గుప్త, గౌతమ్ రెడ్డి, రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న క్షేత్రంలో శ్రావణమాసం ఏర్పాట్లు

**దర్శనం క్యూలైన్లో తనిఖీలు**

**ఆలయానికి భక్తుల అధికంగా ఉంటుందని దృష్టిలో ఉంచుకొని వివిధ ఏర్పాట్లు నిర్వహించారు**

**ఆర్జిత సేవ టికెట్ల క్యూలైన్లను వేరు వేరు ఏర్పాట్లు**



శ్రీశైలం (ప్రశ్న న్యూస్) నెల 17.08.2023 నుండి 15.09.2023 వరకు శ్రావణమాసోత్సవాలు నిర్వహించబడనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ మాసోత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి.ఇందులో భాగంగా కార్యనిర్వహణాధికారి ఇంజనీరింగ్, ఆలయం,వ్యాకాంప్లెక్స్, పారిశుద్ధ్య విభాగ అధికారులతో కలిసి క్యూకాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ఆర్జితసేవా క్యూలైన్లను, సుదర్శనం అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు, విరాళాల సేకరణ కేంద్రం, మొదలైన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయాలన్నారు.శ్రీ స్వామివారి స్పర్శదర్శనం, వివిధ ఆర్జితసేవలకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనాలకు కూడా వేరు వేరు క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు.దర్శన క్యూలైన్లు శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్ కౌంటర్లను భక్తులు సులభంగా గుర్తించేందుకు వీలుగా తగినన్నీ సూచికబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా క్యూకాంప్లెక్స్ మొత్తం కంపార్టుమెంట్లలో 12 కంపార్టుమెంట్లను ఉచిత దర్శనానికి వినియోగించాలన్నారు. అలాగే శీఘ్రదర్శనానికి రూ. 150/-లు) ఆరు కంపార్టుమెంట్లను వినియోగించాలని సూచించారు. ఇంకా వారు మాట్లాడుతూ ఆయా క్యూలైన్లలో శుచీ శుభ్రతల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ముఖ్యంగా క్యూకాంప్లెక్స్ లోని శౌచాలయాల శుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా క్యూకాంప్లెక్స్ లో మరిన్నీ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శౌచాలయాలలో కూడా విద్యుద్దీపాలు సజావుగా పనిచేసేవిధంగా నిరంతరం పర్యవేక్షిస్తుండాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు.క్యూ కాంప్లెక్స్ లోని భక్తులకు నిరంతరం మంచీనీరు, అల్పాహారం, బిస్కెట్లు అందజేస్తుండాలన్నారు. క్యూలైన్లను పరిశీలించిన తరువాత విరాళాల సేకరణ కేంద్రాన్ని (డొనేషన్ కౌంటర్) కూడా కార్యనిర్వహణాధికారి పరిశీలించారు.. క్యూకాంప్లెక్స్ లో మరో 4 శౌచాలయాలను అదనంగా నిర్మించేందుకు చర్యలను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారుల ను ఆదేశించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ దాతలకు దేవస్థానం నిర్వహిస్తున్న విరాళాలపథకాల గురించి తెలియజేస్తుండాలని అక్కడి సిబ్బందికి సూచించారు.ముఖ్యంగా దాతలు ఆయా పథకాలకు రూ. 50,000/-లు లేదా 1,00,000/-లు చెల్లించినప్పుడు ఆయానిర్దిష్ట వేళలో ప్రత్యేక దర్శనం కల్పించాలన్నారు. కాగా ప్రస్తుతము అమలులో ఉన్నట్లుగానే శ్రావణమాసంలో సర్వదర్శనం (ఉచితదర్శనం) తో పాటు.శీఘ్రదర్శనం (రూ.150/-ల రుసుముతో) అతిశీఘ్రదర్శనం (రూ.300/-ల రుసుముతో) కొనసాగుతాయి.ఈ శీఘ్ర, అతిశీఘ్ర దర్శనం 70 శాతం టికెట్లను ఆన్లైన్లో కూడా అందుబాటులో ఉంచడం జరిగింది.భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 12వ తేదీ నుంచి సెప్టెంబరు 15వ తేదీ వరకు అంటే శ్రావణమాసం ముగిసేంత వరకు వచ్చే శని, ఆది, సోమవారాలు మరియు పర్వదినాలు / సెలవురోజులైన స్వాతంత్ర్య దినోత్సవం ( 15.08.2023), వరలక్ష్మీవ్రతం 25.08.2023), శ్రావణపౌర్ణమి (31,08.2023). శ్రీ కృష్ణాష్టమి (06.09.2023) రోజులలో శ్రీస్వామివారి గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడ్డాయి.అభిషేకాలు నిలుపుదల చేసిన ఈ నిర్ధారిత రోజులలో రూ. 500/-ల రుసుముతో శ్రీస్వామివార్ల స్పర్శదర్శనానికి అవకాశం కల్పించబడింది. రోజుకు నాలుగు విడతలలో స్పర్శదర్శనం కల్పించబడుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్నట్లుగానే స్పర్శదర్శనం టికెట్లు ఆర్జితసేవా టికెట్లను భక్తులు ఆన్లైన్ ద్వారా దేవస్థానం వెబ్ సైట్ నుంచి పొందాల్సి వుంటుంది.భక్తులు మరింత సులభతరంగా టికెట్లను పొందేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన దేవస్థానం యాప్ నుంచి కూడా ఆయా టికెట్లను పొందవచ్చు. టికెట్ల లభ్యతను బట్టి ఒక గంట ముందువరకు కూడా భక్తులు ఆన్లైన్ ద్వారా ఆయా టికెట్లను పొందే వీలు కల్పించబడింది.అదేవిధంగా ఆర్జితసేవా కర్తలు స్పర్శదర్శనం టికెట్ పొందిన వారు విధిగా వారు ఆన్లైన్ ద్వారా పొందిన టికెట్ ప్రింట్ కాపీని హార్డ్ కాపీని వెంట తెచ్చుకోవలసివుంటుంది. ఆన్లైన్ ద్వారా పొందిన అయా టికెట్లను స్కానింగ్ జరిపిన తదుపరి మాత్రమే ఆర్జితసేవాకర్తలను స్పర్శదర్శనం టికెట్లు పొందిన వారిని అనుమతించడం జరుగుతుంది.అదేవిధంగా సేవాకర్తలు మరియు స్పర్శదర్శనం టికెట్ పొందిన తప్పనిసరిగా ఆధార్ కార్డు గుర్తింపు ప్రతిని (ఒరిజినల్ లేదా జిరాక్స్ ప్రతిని) తీసుకుని రావలసి వుంటుంది.ఆధార్ గుర్తింపును అనుసరించే ఆర్జితసేవాకర్తలను స్పర్శదర్శనం టికెట్లు పొందిన వారిని అనుమతించడం జరుగుతుంది.కాబట్టి భక్తులు టికెట్టు / ప్రింటు కాపీని మరియు ఆధార్ కార్డ్ ప్రతిని ఒరిజినల్ ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవలయును.కాగా ఈ నిర్దిష్ట రోజులలో మినహా తక్కిన రోజులలో మంగళ, బుధ, గురు, శుక్రవారాలలో మధ్యాహ్నం గం. 2.00ల నుంచి కల్పించబడుతున్న ఉచిత స్పర్శదర్శనం యథావిధిగా కొనసాగుతుంది. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ. సహాయ కార్యనిర్వహణాధికారి ఐ.ఎన్.వి. మోహన్, పర్యవేక్షకులు మధుసూధన్రెడ్డి, హిమబిందు, అయ్యన్న, నాగరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ( ఐ/సి) చంద్రశేఖరశాస్త్రి, ఎలక్ట్రికల్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు. (ఐ /సి) పి.వి.సుబ్బారెడ్డి, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం బద్వేలు ఆర్డిఓ ఆకుల వెంకటరమణ

**బద్వేలు** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీలో వైకాపా నేత ఆక్రమణ పై ఆర్డిఓ ఆకుల వెంకటరమణ స్పందించారు ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు గోపవరం మండలం తాసిల్దార్ దామోదర్ రెడ్డి ద్వారా రికార్డులు తెప్పించారు రికార్డులు ఆర్డీవో పూర్తిగా పరిశీలించారు ఆక్రమిత భూమిలో చేపట్టిన నిర్మాణాలు పూర్తిగా తొలగిస్తామని తెలిపారు భూమి ఆక్రమణ నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ కె వి కృష్ణారెడ్డి అడ్డుకున్నారని తెలిపారు మరో మారు ఆక్రమిత భూమిపై విచారించగా గోపవరం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంగా తేల్చారని తెలిపారు తాజాగా నిర్మాణాలు చేపట్టిన వ్యక్తికి గోపవరం తాసిల్దార్ తో పాటు బద్వేలు మున్సిపల్ కమిషనర్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు చట్టబద్ధ గడువు ముగిసిన తర్వాత స్వాధీన ప్రక్రియ పూర్తి చేస్తామని ఆర్డీవో తెలిపారు

## మైనార్టీ మహిళ వైద్యం కోసం స్పందించిన సిఎం

**- తక్షణ ఆర్థిక సహాయం కోసం కలెక్టర్ కు ఆదేశం**

**రాజమహేంద్రవరం** మంగళవారం జిల్లా పర్యటన ముగించుకుని వెళుతున్న సందర్భంలో రాజమహేంద్రవరం కు చెందిన ఎస్కే అబ్దుల్ షుకుర్ తన కుమార్తె ఎస్కే. షర్మిలా (40) కీళ్ళ వాతము సమస్య తో బాధపడుతున్నట్లు తెలియచేసి, తమ కుమార్తె వైద్య ఖర్చులు భరించే స్థితిలో లేమని , తమ కుమార్తె కు వైద్య కోసం ఆర్థిక సహాయం కోసం అభ్యర్థించారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం గా లక్ష రూపాయల అందించి పాపకు మెరుగైన వైద్య చికిత్స చేయించాలని కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందని ఆమేరకు ఎస్కే షర్మిల వైద్య ఖర్చుల కోసం లక్ష రూపాయలు చెక్కు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.తమ కుమార్తె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి స్వయంగా స్పందించి ఇచ్చిన హామీ కి ముందస్తు భరోసాగా లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయడం పై ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## క్యూ కాంప్లెక్స్ ను పరిశీలించిన కార్యనిర్వహణాధికారి

**శ్రీశైలం** ఆగష్టు 17వ తారీకు నుండి సెప్టెంబర్ 15 వ తారీకు వరకు శ్రావణమాసోత్సవాలు నిర్వహించబడనున్నాయి.భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ మాసోత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లుచేయబడుతున్నాయి.ఇందులో భాగంగా మంగళవారం రోజు కార్యనిర్వహణాధికారి ఇంజనీరింగ్,ఆలయం, క్యూకాంప్లెక్స్ పారిశుద్ధ్య విభాగ అధికారులతో కలిసి క్యూకాంప్లెక్స్,దర్శనం క్యూలైన్లు,ఆర్జితసేవా క్యూలైన్లను,శీఘ్రదర్శనం మరియు అతిశీఘ్రదర్శనం క్యూలైన్లు, విరాళాల సేకరణ కేంద్రం, మొదలైన వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు.శ్రీ స్వామివారి సర్వదర్శనం, వివిధ ఆర్జితసేవలకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనాలకు కూడా వేరు వేరు క్యూలైన్లను ఏర్పాటు చేయాలన్నారు.

దర్శన క్యూలైన్లు మరియు శీఘ్రదర్శనం, అతిశీఘ్రదర్శనం టికెట్ కౌంటర్లను భక్తులు సులభంగా గుర్తించేందుకు వీలుగా తగినన్నీ సూచికబోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా క్యూకాంప్లెక్స్ మొత్తం కంపార్టుమెంట్లలో 12 కంపార్టుమెంట్లను ఉచిత దర్శనానికివినియోగించాలన్నారు.అలాగే శీఘ్రదర్శనానికి రూ. (150/-లు) ఆరు కంపార్టుమెంట్లను వినియోగించాలని సూచించారు.ఈవో మాట్లాడుతూ ఆయా క్యూలైన్లలో శుచీ శుభ్రతల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ముఖ్యంగా క్యూకాంప్లెక్స్ లోని శౌచాలయాల శుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా క్యూకాంప్లెక్స్ లో మరిన్నీ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శౌచాలయాలలో కూడా విద్యుద్దీపాలు సజావుగా పనిచేసే విధంగా నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు.ఎలక్ట్రికల్ విభాగాన్ని క్యూ కాంప్లెక్స్ లోని భక్తులకు నిరంతరం మంచీనీరు, అల్పాహారం, బిస్కెట్లు అందజేస్తుండాలన్నారు. క్యూలైన్లను పరిశీలించిన తరువాత విరాళాల సేకరణ కేంద్రాన్ని (డొనేషన్ కౌంటర్) కార్యనిర్వహణాధికారి వారు పరిశీలించారు.క్యూకాంప్లెక్స్ లో మరో 4 శౌచాలయాలను అదనంగా నిర్మించేందుకు చర్యలను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# ఏపీలో సమ్మె సైరెన్ మోగించిన విద్యుత్ ఉద్యోగులు

**అమరావతి :** ఏపీలో విద్యుత్ ఉద్యోగులు సమ్మె సైరెన్ మోగించారు. తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మెకు పూనుకున్నారు. దీంతో బుధవారం అర్ధరాత్రి నుంచి విద్యుత్ ఉద్యోగులంతా నిరవధిక సమ్మెలోకి వెళ్లనున్నారు. జెన్కో, ట్రాన్స్కో, డిస్కమ్‌ల సిబ్బంది మొత్తం సమ్మెలోకి దిగనున్నారు. మంగళవారం ఉద్యోగులంతా వర్క్ టూ రూల్‌లో ఉన్నారు. బుధవారం పెన్‌డౌన్ కార్యక్రమం చేపట్టనున్నారు. అలాగే రేపు సాయంత్రంలోపు మొబైల్ సిమ్‌లు ఇచ్చేయాలని ఉద్యోగులు నిర్ణయం తీసుకున్నారు. ఎమర్జెన్సీ సర్వీస్‌లు మినహా మిగతా వాటికి హాజరుకాకూడదని నిర్ణయం తీసుకున్నారు. వేతన సవరణపై యాజమాన్యం, ఉద్యోగులు మధ్య చర్చలు కొలిక్కిరాలేదు. దీంతో విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి దిగేందుకు రెడీ అయ్యారు.



# కర్ణాటకలో అవినీతి కలకలం

వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఏకంగా కర్ణాటక మంత్రిపైనే అవినీతి ఆరోపణలు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దానికి సంబంధించి ఓ లేఖ కూడా వైరల్ కావడంతో సిద్ధరామయ్య సర్కార్ అప్రమత్తమైంది. అయితే ఈ అవినీతి ఆరోపణలకు సంబంధించిన లేఖ ఫేక్ లెటర్ అని అధికార పార్టీ కొట్టిపారేస్తోంది. ఈ క్రమంలోనే మంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణలను నిగ్గు తేల్చేందుకు ఈ కేసును సీఐడీకి అప్పగిస్తున్నట్లు సిద్ధరామయ్య ప్రభుత్వం వెల్లడించింది. కర్ణాటక వ్యవసాయశాఖ మంత్రి చెలువరాయస్వామిపై అవినీతి ఆరోపణలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో పెను తుఫాన్‌గా మారాయి. లంచం కోసం వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి చెలువరాయస్వామి వేధిస్తున్నారనే ఆరోపణలు రాగా వాటికి సంబంధించి కొంతమంది ఉన్నతాధికారులు గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తూ లేఖ రాసినట్లు వార్తలు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ల ద్వారా ప్రతినెలా తలా రూ. 8 లక్షలు లంచం ఇవ్వాలని ఆ శాఖ ఉద్యోగులపై మంత్రి చెలువరాయస్వామి ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ అవినీతి ఆరోపణలపై మండ్య జిల్లా వ్యవసాయశాఖలో పనిచేస్తున్న ఏడుగురు అసిస్టెంట్ డైరెక్టర్లు గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్‌కు రాసినట్లు ఉన్న ఒక లేఖ సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతోంది. అయితే ఆ లేఖను చీఫ్ సెక్రటరీ వందితా శర్మకు పంపించి దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని గవర్నర్ సూచించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఇలాంటి అవినీతి సంప్రదాయాన్ని అడ్డుకోకుంటే కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్యలకు పాల్పడతామని బాధితులు హెచ్చరించడం కొసమెరుపు. అయితే ఈ మంత్రి అవినీతి లేఖ వ్యవహారం ప్రస్తుతం కర్ణాటక రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై స్పందించిన సీఎం సిద్ధరామయ్య ఆ లేఖ నకిలీదని పేర్కొన్నారు. బీజేపీ దాని మిత్రపక్షం జేడీఎస్ ఉద్దేశపూర్వకంగా నకిలీ లేఖను సృష్టించి కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్షాల చర్య అని భావిస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ మంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసును సీఐడీకి అప్పగిస్తున్నట్లు కర్ణాటక సీఎంఓ వెల్లడించింది. ఈ నిర్ణయం కంటే ముందే మాట్లాడిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య.. అలాంటి లేఖను ఏ అధికారి రాయలేదని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ చెప్పినట్లు తెలిపారు. మరోవైపు కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న ఈ అవినీతి ఆరోపణలపై ప్రతిపక్షాలైన బీజేపీ, జేడీఎస్, ఆమ్ ఆద్మీ పార్టీలు తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. ఒకవేళ ఆ లేఖ నకిలీది అయితే గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ ఎందుకు స్పందిస్తారని ప్రశ్నలు కురిపించాయి. ఇలా అవినీతి ఆరోపణలు వచ్చిన మంత్రిని ముఖ్మమంత్రి సిద్ధరామయ్య సమర్థించడం మంచిది కాదని విమర్శించాయి.

# బాసర ఐఐఐటీలో విద్యార్థి ఆత్మహత్య

సంవత్సరం విద్యార్థి జాదవ్ బబ్లూ వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. యువకుడు ఉంటున్న హాస్టల్ గదిలో ఉరేసుకున్నాడు. ఆ యువకుడిది సంగారెడ్డి జిల్లా నారాయణ్‌ఖేడ్‌గా అధికారులు గుర్తించారు. యువకుడి మృతదేహాన్ని నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బబ్లూ వ్యక్తిగత కారణాల వల్ల బలవన్మరణానికి పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. బబ్లూ ఆత్మహత్య గురించిన సమాచారాన్ని అతని కుటుంబసభ్యులకు అందించారు. కాగా, ఈ ఏడాదిలో బాసర ట్రిపుల్ ఐటీలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని అధికారులు తెలిపారు. విద్యాలయాల్లో వరుస విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. కాగా మంగళవారం హైదరాబాద్ ఐఐటీలోనూ ఓ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది.

### హైదరాబాద్ ఐఐటీలో విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్ ఐఐటీలో విద్యార్థిని ఆత్మహత్య సంగారెడ్డి శివారు కందిలో గల ఐఐటీ హైదరాబాద్‌లో మరో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. మానసిక ఒత్తిడితో మమైత నాయక్(21) అనే విద్యార్థిని సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది.

ఈ విద్యాలయంలోనే చదువుతున్న విద్యార్థి కార్తీక్ జులై 17న అదృశ్యమై విశాఖపట్నం బీచ్‌లో బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం శోచనీయం. సంగారెడ్డి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన మమైత నాయక్ జులై 26న ఎంటెక్ ప్రథమ సంవత్సరంలో చేరారు. సోమవారం తన గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకుంది. మొదట చున్నీతో ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. చున్నీ తెగిపోతుందేమోనని తాడుతో ఉరివేసుకుని బలవన్మరణం చేసుకుంది. ఈ విషయాన్ని గమనించిన విద్యార్థులు రాత్రి 10 గంటలకు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమె ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు. కాగా, 'నా చావుకు ఎవరూ కారణం కాదు. మానసిక ఒత్తిడి గురవుతున్నాను' అని రాసి ఉన్న లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే, తల్లిదండ్రులు మాత్రం ర్యాగింగ్ వల్లే తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని అంటున్నారు. కాలేజీ యాజమాన్యం మాత్రం అలాంటిదేమీ జరగలేదని స్పష్టం చేసింది.

# కేసీఆర్ బతికిందే కేసీఆర్ వల్ల

రద్దు చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన ద్రోహి కేసీఆర్. 1996 లో మంత్రిగా కేసీఆర్ మాట్లాడిన మాటలు వినాలని కేటీఆర్ కు సూచిస్తున్నా. సోనియా వల్లనే తెలంగాణ సాకారమైందని 13 జూన్ 2014లో శాసన సభలో కేసీఆర్ చెప్పారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ను, రేవంత్ రెడ్డిని దోషిగా ఎలా నిలబెడతారు? తెలంగాణ కోసం 2011లో అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకున్నది, నిలదీసింది నేనే.

చంద్రబాబు సహచరుడిగా ఉన్నా ఆనాడు తెలంగాణపై నా నిబద్ధత మారలేదు. ఆనాడు గవర్నర్ పై దాడి ఘటనలో సభ నుంచి సస్పెండ్ అయ్యాను. 24 జనవరి 2014లో సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై 54 నిమిషాలు సభలో వివరించా. హైదరాబాద్ తో కూడిన తెలంగాణ రాష్ట్రం కావాలని నొక్కి చెప్పా. అప్పర్ సీలేరు, లోయర్ సీలేరులో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని చెప్పా. ఎవరికి తలవంచకుండా తెలంగాణ కోసం మాట్లాడిన నిఖార్సైన తెలంగాణ బిడ్డను నేను.

కేసీఆర్ నిన్ను నమ్మి వచ్చిన వారిని మోసం చేసిన సంగతి మరిచిపోయావా? కేసీఆర్ నీ పార్టీ బతికిందే కాంగ్రెస్ తో. కాంగ్రెస్ లేకపోతే నువ్వు, నీ కుటుంబం అడుక్కు తినేవారు. 24 సంవత్సరాల నా రాజకీయ ప్రస్తానంలో ఏనాడు నేను తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడలేదు. సమైక్య రాష్ట్రంలో సీమాంధ్ర పాలనపై మాత్రమే నేను విమర్శలు చేశా. కేసీఆర్ తన అవసరానికి ఒకసారి టీడీపీతో, మరోసారి కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నారు. సన్నాయి నొక్కులు నొక్కుతున్న కిషన్ రెడ్డి 2011లో కేసీఆర్ తో పొత్తు పెట్టుకుంది నిజం కాదా? శాసన మండలి ఎన్నికల్లో ఓట్లు కిరణ్ కుమార్ రెడ్డికి అమ్ముకున్నది నిజం కాదా.? ఉద్యమాన్ని వ్యతిరేకించిన నాయకులను ఇవాళ కేసీర్ అక్కున చేర్చుకున్నారు.

### నన్ను అలా అంటే సమాజం నమ్మదు

సమైక్య రాష్ట్రానికి మద్దతు ఇచ్చిన జగన్ కు ప్రగతి భవన్ పిలిచి భోజనం పెట్టింది కేసీఆర్. తెలంగాణ ద్రోహులతో అంటకాగిన కేసీఆర్ దుర్మార్గుడు. లాలూచీలో కేసీఆర్ ను మించినవారు ఈ దేశంలో ఇక పుట్టరు. మీరా తెలంగాణపై నా నిబద్ధత గురించి మాట్లాడేది. 2014 కు పూర్వం మేం ఏం మాట్లాడినా తెలంగాణ కోసమే మాట్లాడాం. నన్ను తెలంగాణ వ్యతిరేకి అంటే తెలంగాణ సమాజం నమ్మదు. ఏ రోకటి కాడ ఆ పాట పాడే వ్యక్తి కేసీఆర్.

### కావాలనే సంయమనం పాటించా

గద్దర్ 2019లో మొదలు పెట్టిన తుది దశ తెలంగాణ ఉద్యమం సాకారం కావాలి. గద్దర్ చివరి కోరిక, ఆకాంక్ష నెరవేర్చేందుకు ఆయన స్ఫూర్తిని మేం కొనసాగిస్తాం. నిక్కర్ పార్టీ, లిక్కర్ పార్టీ ఒక్కటయ్యాయని గద్దరన్న నాతో చెప్పారు. యుద్ధం వ్యూహాత్మకంగా చేయాలని నాకు సూచించారు. కేసీఆర్ క్రిమినల్ పొలిటీషియన్ అని జాగ్రత్తగా ఉండాలని ఆయన అప్పుడే చెప్పారు. గద్దర్ మరణించారని ఇప్పటివరకు నేను సంయమనం పాటించా.

ప్రజా కోర్టులో కేసీఆర్ దోషిగా నిలబడ్డారు ప్రజల గుండెల్లో గద్దర్ వీరుడిగా నిలబడ్డారు. గద్దర్ మరణాన్ని రాజకీయం చేయొద్దనే నేను విజ్ఞత ప్రదర్శించా లక్ష్యాన్ని చేరేవరకు కార్యదీక్షతో పనిచేస్తామని కేసీఆర్ ను హెచ్చరిస్తున్నా. నేను లేవనెత్తిన అంశాలపై, తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహంపై అమరవీరుల స్థూపం వద్ద చర్చకు సిద్ధం. నువ్వు వస్తావో, కేటీఆర్ ను పంపుతావో హరీష్ ను పంపుతావో తేల్చుకో. ఈసారి వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ కు 25కు మించి సీట్లు రావు. అందుకే కేసీఆర్ కాంగ్రెస్ పై దాడి చేస్తున్నారు" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# నెలాఖరులోపు బాధితులకు పంట నష్ట సాయం

అని అడిగి తెలుసుకుంటున్నారు. గతంలో అధికారంలో ఉన్న అధికారులు పేపర్లలో ఫొటోలు వచ్చేలా చేసుకునే వారని, సమస్య రాగానే వచ్చి హడావుడి చేసేవారని గుర్తు చేశారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం సాయం అందేలా చేస్తే చాలనుకుని ముందుకు వెళ్లినట్లు సీఎం జగన్ వెల్లడించారు. వారం రోజులు పాటు జిల్లా కలెక్టర్లంతా ప్రజలకు అందుబాటులో ఉండేలా చేశామని బాధితులందరికీ సాయం అందించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. తానే స్వయంగా వచ్చి వరద బాధితులను కలుస్తానని చెప్పానని మాట ప్రకారం ఇప్పుడు జిల్లాలో పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే వరద బాధితులకు నిత్యావసరాలు అందించామన్నారు. ఇళ్లు దెబ్బతిని ఉంటే రూ. 10 వేలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

అందరికీ రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశామని వరద సాయం అందుకుంటే ఇక్కడకు వచ్చి తనకు చెప్పండని అన్నారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలన్నదే తమ తాపత్రయం అని డబ్బులు మిగుల్చుకోవాలనే ఆరాటం తమ ప్రభుత్వానికి లేదన్నారు. ఈ వరదకు సంబంధించి మీకు ఏ మంచి జరిగింది, కలెక్టర్ ఏ విధంగా చేయించాడని అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తాను అధికారులను నిలదీయడానికి రాలేదని అధికారులకు శభాష్ అని చెప్పి, వెన్ను తట్టి బాగా చేశారని మీరు పొగిడితే వినాలని వచ్చానని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఎక్కడైనా పొరపాటు జరిగి ఉంటే అధికారులు, ముఖ్యమంత్రి ముందే చెప్పాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు మొదట్లో వైఎస్ హయాంలో ల్యాండ్ అక్విజేషన్ జరిగినప్పుడు లక్ష, లక్షన్నరకు కొనుగోలు చేశారని గుర్తు చేశారు. దాన్ని తాను 5 లక్షలు ఇస్తానని చెప్పానని ఆ మిగిలిన 3.5 లక్షలు కూడా కచ్చితంగా ఇచ్చేస్తామని వివరించారు. సీఎం జగన్ వల్ల నష్టపోయామనే మాట ఎక్కడా వినపడకుండా చేస్తానని అన్నారు. సీఎం జగన్ ప్రజలకు మంచి మాత్రమే చేస్తాడని చెడు మాత్రం ఎప్పుడకీ చేయడని గుర్తు పెట్టుకోండంటూ వ్యాఖ్యానించారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఓ పేద విద్యార్థి పెద్ద కలను సాకారం చేసేందుకు ఇప్పటికే భారీగా ఆర్థికసాయం చేసింది వైసిపి ప్రభుత్వం. అయితే తన లక్ష్యం నెలవేరాలంటే మరిన్ని డబ్బులు కావాలని దయచేసి సాయం చేయాలని యువతి సీఎంను కోరింది. దీంతో మరింత సాయం అందిస్తామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన శ్రావణి చదవులో మంచి చురుకైన అమ్మాయి. పైలట్ కావాలన్న ఆమె కలను ఆర్థికకష్టాలు అడ్డుపడ్డాయి. కానీ ఎలాగయినా తన లక్ష్యాన్ని సాధించాలని పట్టుదలతో వున్న శ్రావణికి తల్లిదండ్రులు అండగా నిలిచారు. గతేడాది జూలైలో రాజమండ్రి పర్యటనకు వచ్చిన సీఎం జగన్ ను తల్లిదండ్రులతో పాటు కలిసింది శ్రావణి. తన ఉన్నత చదువుకు ఆర్థిక సాయం చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు

జగన్. దీంతో శ్రావణి ఏవియేషన్ శిక్షణకు వైసిపి ప్రభుత్వం రూ. 50 లక్షల ఆర్థిక సాయం చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రోత్సాహంతో ఏవియేషన్ శిక్షణ ప్రారంభించిన జాహ్నవి అంతర్జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టించింది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా చేపట్టిన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న మొదటి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. అయితే ఇలా ఎంత ప్రతిభ వున్నా పైలట్ శిక్షణ పొందేందుకు భారీగా ఖర్చుచేయాల్సి వుంటుంది. దీంతో ఫ్లోరిడాలో కమర్షియల్ పైలెట్ శిక్షణ నిమిత్తం అవసరమైన ఆర్థిక సాయం చేయాలని సీఎం జగన్ ను మరోసారి విజ్ఞప్తి చేసింది జాహ్నవి. మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సాయంతో మరోసారి సీఎంను కలిసింది జాహ్నవి. ఆమె విజ్ఞప్తిని మన్నించిన సీఎం ఆర్థికసాయంపై సానుకూలంగా స్పందించారు.

# ఆర్ 5 జోన్ ఇళ్లపై సుప్రీంకోర్టుకు ఏపీ సర్కార్

చేసిన పిటిషన్‌కు న్యాయస్థానం డైరీ నంబర్ కేటాయించింది. మరో వారంలో విచారణకు వచ్చే అవకాశం ఉంది. రాజధానిలోని 9 గ్రామాల రైతులు కేవియట్ పిటిషన్‌ను కూడా సుప్రీంకోర్టులో దాఖలు చేశారు. తమ వాదనలు కూడా వినాలని రాజధాని రైతులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

### సీఆర్డీఏ చట్టాన్ని ఉల్లంఘించి ఆర్ 5 జోన్

ఆర్ 5 జోన్ చట్ట విరుద్ధమంటూ రాజధాని ప్రాంత రైతు సంక్షేమ సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ సంఘాలు వేసిన పిటిషన్ విచారించిన త్రిసభ్య ధర్మాసనం.. ఇళ్ల నిర్మాణంపై స్టే ఇచ్చింది. ప్రభుత్వం ఇక్కడ వివిధ వర్గాలకు ఇళ్లు కట్టించేందుకు 1402 ఎకరాలు కేటాయించింది. ఇందులో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వారిని లబ్ధిదారులుగా చేసింది. దీనిపైనే అమరావతి రైతులు పోరాటం చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ మార్చడం చట్ట విరుద్ధమని వారు వాదిస్తున్నారు.

### హైకోర్టు తీర్పులో కీలక అంశాలు

హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పులో కీలక అంశాలు ఉన్నాయి. అమరావతి ఆర్5 జోన్‌లో చేపట్టే ఇళ్ల నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీం ఉత్తర్వుల ప్రకారం పేదలకు ఇస్తున్న పట్టాలు అంతిమ తీర్పునకు లోబడి ఉంటాయని హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. స్థలం ఇవ్వడానికి మాత్రమే అనుమతి గానీ కట్టడానికి కాదనిస్ఫష్టం చేసింది. అదే సమయంలో ప్రభుత్వం తామే నిర్ణయించిన భూమి విలువ రూ. 345 కోట్లు సీఆర్డీఏకు చెల్లించలేదని హైకోర్టు ధర్మాసనం మరో కారణంగా తెలిపింది. మూడో కారణంగా మొత్తం ఖర్చు 1500 – 2000 కోట్లు స్థలాలు/ ఇల్లు తీర్పు వ్యతిరేకంగా వస్తే ఎవరు దీనికి భాధ్యత ? వహిస్తారని ప్రశ్నించింది. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తుంటే కోర్టు చూస్తూ ఊరుకోదని స్పష్టం చేసింది.

### సుప్రీం కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే ప్రజా ధనం వృధా

అమరావతి తీర్పు లో కూడా అప్పటి వరకు చేసిన ఖర్చు వృధా అవుతుందని కోర్టు చెప్పిందని ధర్మాసనం తెలిపింది. సీఆర్డీఏ నిబంధనల ప్రకారం భూమి కోల్పోయిన వారికి హౌసింగ్ కోసం 5 శాతం భూమి కేటాయించారని కానీ బయట వారికి స్థలాలు ఇస్తామని తెచ్చిన సవరణలు చర్చనీయాంశంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులలో ఇళ్ళ నిర్మాణం అనుమతించ లేమని ధర్మానసం స్పష్టం చేసింది. సుప్రీం లో కేసులు తేలిన తరువాత మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని తీర్పు చెప్పింది. హైకోర్టు తీర్పును ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో అక్కడ వచ్చే తీర్పును బట్టి అమరావతిలో ఇళ్ల స్థలాల నిర్ణయం ఆధారపడి ఉంటుంది. డిసెంబర్‌లో రాజధాని కేసుల విచారణ సుప్రీంకోర్టులో జరగనుంది.

# ఆ గోతులతో నా నడుం విరిగిపోయింది

ప్రెజెంటేషన్ ఇచ్చారు. పోలవరం నిర్వాసితులను సీఎం జగన్ మోసం చేశారని చంద్రబాబు ఆరోపించారు. నాలుగేళ్లలో ఏ ఒక్కరికీ పరిహారం అందించలేదని అన్నారు. పైగా, లబ్ధిదారుల జాబితాలో మార్పులు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పట్టిసీమతో సమానంగా ఎకరానికి రూ. 19 లక్షలు పరిహారం ఇస్తానని జగన్ ఇచ్చిన హామీ ఏమైందని చంద్రబాబు జగన్‌ను నిలదీశారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో పోలవరం నిర్వాసితులకు కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి పునరావాసం కల్పించామని గుర్తు చేశారు. ఇళ్ల నిర్మాణం కూడా వేగంగా చేపట్టామని గుర్తు చేశారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పరిధిలో కొత్తగా ఒక్క కట్టడం కూడా జగన్ మోహన్ రెడ్డి చేపట్టలేదని విమర్శించారు. ఇంకా 214 కట్టడాలు కట్టాల్సి ఉండగా, 50 శాతం కూడా కనెక్టివిటీ పనులు చేయలేదని, అవి ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని అన్నారు. విశాఖపట్నం తాగునీటి అవసరాల కోసం ఉద్దేశించిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి సుమారు 23 టీఎంసీల నీటిని సరఫరా చేయాలని ప్రణాళిక చేస్తే, దాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టేసిందని చంద్రబాబు తప్పుబట్టారు. ఇంకా మరో 2 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తే, పురుషోత్తపట్నం పథకానికి భూములు ఇచ్చిన రైతులను జగన్ మోసం చేశారని అన్నారు. రాజమండ్రి నుంచి పురుషోత్తపట్నంకు వచ్చే రహదారి కూడా గోతుల మయంగా ఉందని అన్నారు. ఆ గోతులతో తన నడుం విరిగిపోయిందని అన్నారు. చంద్రబాబు రాజమండ్రి నుంచి పురుషోత్తపట్నం చేరుకున్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం తొలి దశ పనులను చంద్రబాబు పరిశీలించారు.

### టీడీపీ వచ్చాక పురుషోత్తపట్నం పూర్తి

టీడీపీ అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా రైతులకు నష్ట పరిహారం ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాజమండ్రి నుంచి పురుషోత్తంపట్నం వరకు రోడ్డు కూడా నిర్మాణం చేపడతానని అన్నారు. మోసం చేసే వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో కలపాలని అన్నారు.

# 10 వేల మందికి మైనార్టీ బంధు

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ నెల 16వ తేదీ నుంచి మొదటి విడతలో పదివేల మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయాలని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు మైనార్టీల సమస్యలపై సచివాలయంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని ఇతర వర్గాలతో సమానంగా మైనార్టీ వర్గాల సంక్షేమం, అభివృద్ధిపై సీఎం కేసీఆర్ దృష్టి సారించినట్టు మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. ఇందులో భాగంగా శ్మశాన వాటికలకు 125 ఎకరాల కేటాయింపు, గౌరవ వేతనం పొందే ఇమామ్‌లు–మౌజామ్‌ల సంఖ్య పెంపు వంటి హామీలను ఇప్పటికే ప్రభుత్వం నెరవేర్చిందని హరీశ్ రావు చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే మైనార్టీలకు రూ.లక్ష ఆర్థిక సాయం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో 10 వేల మంది అర్హులకు మొదటి విడతలో ఈనెల 16 నుంచి రూ.లక్ష చెక్కుల పంపిణీ ప్రారంభించాలని సూచించారు. ఇందుకు గానూ మొత్తం రూ.400 కోట్లు కేటాయించాలని ఆర్థికశాఖను హరీశ్ రావు ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో జనాభా దామాషా ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొనసాగాలని అధికారులకు మంత్రి హరీశ్ రావు సూచించారు. మైనార్టీల జనాభా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఉపసభాపతి పద్మారావు, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ, సీఎస్ శాంతి కుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మీ దయ ఉంటే మళ్లీ గెలుస్తాను

స్వర్ణయుగంగా మారిందని అన్నారు. పనిచేసే ప్రభుత్వాలను ప్రజలు కాపాడుకోవాలని కోరారు. బీసీ బంధు పథకంలో భాగంగా మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రజల దయ ఉంటే తాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తానని అన్నారు. ఓట్ల కోసం తన జీవితంలో మందు పోయలేదని.. పైసలు పంచలేదని మంత్రి కేటీఆర్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కూడా మందు పోయించను పైసలు పంచనని అన్నారు. ఒకవేళ ఓడిపోతే.. ఎలాగైనా ప్రజలకు సేవ చేసుకుంటూనే ఇంట్లో కూర్చుంటానని అన్నారు. మందు పోయించి పైసలు పంచే చిల్లర రాజకీయం చేయనని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నంత వరకు రాష్ట్రానికి డోకా లేదని చెప్పారు. సిరిసిల్లలో మెడికల్ కాలేజ్‌లో సెప్టెంబర్‌లో ప్రారంభిస్తామని తెలిపారు. అట్టడుగు వర్గాల పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దళితుల అభివృద్ధి కోసం రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని.. బీసీ, ఎంబీసీల్లోని 14 కులవృత్తులు చేసుకునేవారికి రూ. లక్ష సాయం అందిస్తున్నామని తెలిపారు. గృహలక్ష్మి పథకం రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తాం అని కేటీఆర్ తెలిపారు.

# బండి సంజయ్ ఆత్మీయ కలయిక వెనుక స్ట్రాటజీ.?

### చర్చనీయాంశంగా సంజయ్ వ్యాఖ్యలు

కాపు, మున్నూరుకాపు సమావేశంలో సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీలో చర్చనీయాంశమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శిండంలో భాగంగా రాష్ట్రంలో అన్ని కులాలవారూ అసంతృప్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. తర్వాత స్వార్థ, కుట్ర రాజకీయాల కోసం కులాన్ని వాడుకుంటున్నారు అనడం ఇప్పుడు చర్చ నీయాంశమయ్యాయి. తనను అధ్యక్షుడిగా తప్పించేందుకు అధిష్టానానికి కొందరు ఫిర్యాదు చేశారని గతంలో సంజయ్ ప్రకటించారు. తాజాగా స్వార్థ, కుట్రా రాజకీయాలని పేర్కొనడంతో ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారన్న చర్చ పార్టీలో జరుగుతోంది. తనపై ఫిర్యాదు చేసిన నేతలను ఉద్దేశించే బండి ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారని ప్రచారం జరుగుతోంది. కులం పేరుతో రాజకీయాలు మంచిది కాదన్న సంజయ్ కాపులు, మున్నూరు కాపులను ఆత్మీయ సమ్మేళనానికి వెళ్లడం, అక్కడ కుట్ర, స్వార్థ రాజకీయాలని వ్యాఖ్యలు చేయడం సంచలనమయ్యాయి.

### కాపులకు దగ్గరయ్యేందుకేనా

కాపు, మున్నూరు కాపు సమావేశంలో బండి వ్యాఖ్యలు తాను కాపులకు దగ్గరయ్యేందుకే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కరీంనగర్ అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో కాపులు ఎక్కువ. మూడు పర్యాయాలు కాపు సమాజికవర్గానికి చెందిన గంగుల కమలాకర్ గెలిచారు. ఈ సారి సంజయ్ తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాపులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో మున్నూరు కాపులు ఎక్కువ. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం వస్తే.. మున్నూరు కాపుల నుంచి అభ్యర్థిని ప్రకటించాలనే ఆలోచనలో సంజయ్ ఉన్నట్లు సమాచారం. బీసీని ముఖ్యమంత్రి చేయాలని బీజేపీ అధిష్టానం యోచిస్తోంది. ఇందులో భాగంగానే బీసీలకు పార్టీ పదవుల్లోనూ ప్రాధాన్యత ఇస్తోంది. ఇప్పటికే లక్ష్మణ్, ఈటల రాజేందర్, బండి సంజయ్‌కు కీలక పదవులు ఇచ్చారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఈటలకు చెక్ పెట్టేందుకే తాజాగా బండి సంజయ్ కాపు కార్డు తెరపైకి తెస్తున్నారని తెలుస్తోంది.

# బంగ్లా ఈజ్ బ్యాక్

రాహుల్ గాంధీకి పార్లమెంట్ సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ పునరుద్ధరించింది. అనర్హత వేటు రద్దుకావడంతో రాహుల్ గాంధీ నాలుగు నెలల అనంతరం పార్లమెంట్‌లోకి సోమవారం అడుగుపెట్టారు. తాజాగా, వాయనాడ్ ఎంపీకి బంగ్లాను కేటాయించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో ఉన్న బంగ్లానే లోక్‌సభ హౌస్ కమిటీ కేటాయించినట్టు పేర్కొన్నాయి. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్ష ఖరారైన తర్వాత లోక్‌సభ సభ్యత్వం రద్దు కావడంతో తుగ్లక్ రోడ్డులోని తన అధికారిక బంగ్లాను రాహుల్ ఖాళీ చేసిన విషయం తెలిసిందే. బంగ్లాను నెల రోజుల్లోగా ఖాళీ చేయాలని రాహుల్ గాంధీకి ఏప్రిల్‌లో లోక్‌సభ హౌస్ కమిటీ నోటీసులు జారీచేసింది. దీంతో ఆయన ఆ బంగ్లాను ఖాళీ చేశారు. 2005 నుంచి రాహుల్ ఆ బంగ్లాలో ఉన్నారు. మళ్లీ అదే బంగ్లాను కేటాయిస్తూ హౌస్ కమిటీ నిర్ణయం తీసుకుందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. రాహుల్ లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించడంతో ఆ బంగ్లా కేటాయిస్తారా? లేదా? అనే సందిగ్ధత ఉండగా లోక్‌సభ హౌస్ కమిటీ దానినే కేటాయించినట్టు తెలుస్తోంది. రాహుల్ గాంధీ తన అధికారిక నివాసం నుంచి బయటకు వెళ్తూ నిజం మాట్లాడినందుకు శిక్ష వేశారు దేశ ప్రజలు తనకు ఇచ్చిన బంగ్లాను లాగేసుకున్నారని, ఇక ఆ ఇంట్లో ఉండటం నాకు ఇష్టం లేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పునరుద్దరించిన తర్వాత ఆయనకు తుగ్లక్ రోడ్డులో ఉన్న బంగ్లానే తిరిగి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున లోక్‌సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి పార్లమెంట్ హౌసింగ్ కమిటీకి లేఖ రాశారు. అయితే, రాహుల్ గాంధీ ఖాళీ చేసిన తర్వాత ఆ బంగ్లాను ఎవరికీ ప్రభుత్వం కేటాయించకపోవడంతో తిరిగి ఆయనకే ఇచ్చినట్టు తెలుస్తోంది.

# డీకేశితో కలిసి ఢిల్లీకి షర్మిల

గాంధీ తరపున చూసుకుంటున్న ఆయన చేరికలు, విలీనాల విషయంలో చురుకుగా ఉంటున్నారు. ఈ క్రమంలో గతంలో డీకే శివకుమార్ తో షర్మిల రెండు, మూడు సార్లు చర్చలు జరిపారు. మరోసారి ఆమె బెంగళూరు వెళ్లినట్లుగా తెలుస్తోంది. డీకే శివకుమార్ తో చర్చల తర్వాత ఢిల్లీకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

### రెండు, మూడు రోజుల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనంపై స్పష్టత

డీకే శివకుమార్ తో పాటు షర్మిల ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ అధినాయకత్వంతో చర్చలు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు.

షర్మిల పార్టీని విలీనం చేసుకునే విషయంలో కాంగ్రెస్ హైకమండ్ ఇంకా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇతర విషయాల్లో బిజీగా ఉండటంతో ఇంకా చర్చలు ప్రారంభించలేదు. కానీ తెలంగాణ రాష్ట్ర నేతలు మాత్రం షర్మిల చేరికను వ్యతిరేకిస్తున్నారు. ఆమెను ఏపీ రాజకీయాలకు పరిమితం చేయాలని తెలంగాణలో నాయకత్వం వద్దని అంటున్నారు. ఈ అంశంపై డీకే శివకుమార్ తెలంగాణ నేతలతో చర్చలు జరిపి.. ఓ క్లారిటీకి వచ్చారని అంటున్నారు. తెలంగాణ నేతల అభిప్రాయం, షర్మిల విజ్ఞప్తులను హైకమాండ్ ముందు ఉంచి ఓ నిర్ణయం తీసుకోవాలని కోరే అవకాశం ఉంది.

### రాహుల్ గాంధీపై షర్మిల వరుస పొగడ్తలు

ఇటీవలి కాలంలో రాహుల్ గాంధీని షర్మిల సోషల్ మీడియా అదేపనిగా పొగుడుతున్నారు. తాజాగా రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని పునరుద్ధరించడంపైనా స్పందించారు. నిజానికి రాహుల్ గాందీ లోక్‌సభ సభ్యత్వం.. సోమవారం పునరుద్ధరించారు. ఒక రోజు ఆలస్యంగా షర్మిల రాహుల్ ను అభినందిస్తూ ట్వీట్ చేశారు. దీనికి కారణం.. విలీన చర్చల విషయంలో ముందుడుగు పడటమేనని భావిస్తున్నారు.

### తెలంగాణ నేతల స్పందనను బట్టి కీలక నిర్ణయాలు

తెలంగాణలో షర్మిల రాజకీయాలు వద్దని ఏపీ పీసీసీచీఫ్‌గా నియమించాలని కొంత మంది సలహా ఇస్తున్నారు. మరో వైపు షర్మిల తెలంగాణలోనే రాజకీయాలు చేయాలనుకుంటున్నారు. షర్మిల తాను పోటీ చేయడానికి పాలేరు టిక్కెట్ అడుగుతున్నారు. వీటన్నింటిపై ఏకాభిప్రాయం వస్తే విలీన ప్రకటన ఈ వారంలోనే ఉండే అవకాశం ఉందంటున్నారు.



# బాలీవుడ్ సినిమాలకు నో చెప్పిన బన్నీ

అల వైకుంఠపురంతో రికార్డు సృష్టించి.. పుష్పతో ఏకంగా పాన్ ఇండియా స్థాయిలో రికార్డులు కొల్లగొట్టి తిరుగులేని స్టార్‌గా ఎదిగాడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. ఇప్పుడు ఆయన సినిమా కోసం యావత్ సినీ లవర్స్ ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల కిందట విడుదలైన పుష్ప సినిమా బాక్సాఫీస్ దగ్గర సృష్టించిన సంచలనాలు అంతా ఇంతా కాదు. ఎలాంటి ప్రమోషన్‌లు లేకుండానే హిందీ బెల్ట్‌పై వంద కోట్ల బొమ్మతో నార్త్ ఆడియెన్స్‌తో జైజైలు కొట్టించుకున్నాడు. ప్రస్తుతం బన్నీ 'పుష్ప-2'తో బిజీగా ఉన్నాడు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ సినిమా తర్వాత బన్నీ, త్రివిక్రమ్‌తో చేతులు కలుపుతున్నాడు. వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్లే చాన్స్ ఉంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా బన్నీ ఓ బాలీవుడ్ దర్శకుడికి నో చెప్పినట్లు తెలుస్తుంది. నాలుగేళ్ల కిందట వచ్చిన ఉరి: ది సర్జికల్ స్ట్రయిక్ సినిమాతో దేశమంతటిని తనవైపు తిప్పుకునేలా చేశాడు దర్శకుడు ఆదిత్య ధార్. ఉరి సినిమాను తెరకెక్కించిన విధానానని సినీ లవర్స్ ఫిదా అయ్యారు. ఆయన టేకింగ్, విజన్‌కు హర్షధ్వానాలు వెల్లువెత్తాయి. అలాంటి దర్శకుడి నుంచి ఇప్పటి వరకు మరో సినిమా రాలేదు. తనకు స్టార్ డైరెక్టర్ ట్యాగ్ తెచ్చిపెట్టిన విక్కీ కౌశల్‌తోనే మరో సినిమాను ఎ÷-లాన్ చేశాడు. దానికి ది ఇమ్మోర్టల్ అశ్వత్థామ అనే పేరును కూడా ఫిక్స్ చేసి ఫ్రీలుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశాడు. కారణం ఏంటో తెలియదు కానీ విక్కీ ఈ సినిమా నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత రణ్‌వీర్ సింగ్‌ను సంప్రదించగా.. ఆయన నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. కాగా తాజాగా ఆ దర్శకుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను సంప్రదించినట్లు తెలుస్తుంది. బన్నీకి కథ బాగా నచ్చిందట. కానీ సినిమా చేయడానికి వెనకా ముందు ఆలోచిస్తున్నాడట. పుష్ప సినిమాలో రగ్గుడ్ లుక్‌లో చూసిన జనాలకు.. అశ్వత్థామ అనే ఇతిహాసం కథలో తన పాత్ర రిజస్టర్ అవుతుందా అనే మిలియన్ల డాలర్ల ప్రశ్నతో నో చెప్పాడని టాక్. పైగా సినిమాలో ఎక్కువ భాగం వీఎఫ్ఎక్స్‌పైనే ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సగానికి పైగా వీఎఫ్ఎక్స్‌పై బేస్ ఉన్న సినిమాలో నటించడం కాస్త రిస్క్ అని భావించాడట. ఇదే విషయాన్ని మేకర్స్‌కు కూడా చెప్పేశాడట.

# పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం

## మా పడతారేంటి..ప్రభుత్వంపై చిరంజీవి వ్యాఖ్యలు




బాబీ దర్శకత్వంలో చిరంజీవి - రవితేజ నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య' సినిమా కొన్ని థియేటర్లలో 200 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా... చిత్రబృందమంతా వేడుక చేసుకుంది. ఈ సందర్భంగా మైకందుకున్న చిరంజీవి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... ప్రత్యేకంగా ఎవరినైనా ఉద్దేశించి అంటున్నారనే విషయంలో పూర్తి స్పష్టత లేనప్పటికీ... తాజాగా ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... 'యాక్టర్ల రెమ్యునరేషన్ పై ప్రభుత్వాలు ఎందుకు మాట్లాడతాయి. మీలాంటి వాళ్లు ప్రత్యేక హోదా గురించి, రోడ్ల నిర్మాణం, ప్రాజెక్టులు, ఉద్యోగ-ఉపాధి అవకాశాల గురించి ఆలోచించాలని చిరంజీవిఅన్నారు. ఇదే సమయంలో... 'పేదవారి కడుపునింపే దిశగా ఆలోచించాలి.. అలా చేస్తే అందరూ మీకు తలవంచి నమస్కరిస్తారు. అంతేగానీ, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం లాగా సినీ పరిశ్రమపై పడతారేంటి..' అని చిరంజీవి స్పందించారు. అనంతరం వాల్తేరు వీరయ్య చిత్ర విజయం తనకెంతో సంతోషాన్నిచ్చిందని చెప్పిన చిరు... ఒకప్పుడు సినిమాలు 100, 175, 200 రోజులు ఆడేవని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు.. రెండు వారాలే ఆడుతున్నాయని.. ఇలాంటి నేపథ్యంలో వాల్తేరు వీరయ్య 200 రోజులు ప్రదర్శిచడం ఆనందంగా ఉందని చిరంజీవి అన్నారు.

## ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఆగలేదు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరీష్ శంకర్ దర్శకత్వంలో మొదలైన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా ఊహించిన విధంగా మధ్యలో చాలాసార్లు నిలిచిపోయింది. ఈ సినిమా స్క్రిప్టి దశలోనే అనేక రకాల మార్పులతో ఆలస్యం అయింది. ఇక మొత్తానికి హరీష్ శంకర్ చాలా హడావిడిగానే సినిమా షూటింగ్ స్టార్ట్ చేసినప్పటికీ కూడా మళ్లీ పవన్ కళ్యాణ్ ఎప్పటిలానే రాజకీయలలో బిజీ అయిపోయి సినిమాను కాస్త పక్కన పెట్టాల్సి వచ్చింది. ఇక పవన్ కేవలం ఇప్పుడు ఓజి సినిమా పైన ఎక్కువగా ఫోకస్ చేస్తూ ఉన్నాడు అని కూడా కథనాలు రావడంతో ఉస్తాద్ భగత్ సింగ్ కూడా ఆగిపోతుందేమో అని అనేక రకాల గాసెప్స్ కూడా వచ్చాయి. అయితే ఈ సినిమాపై ఇలాంటి కథనాలు వైరల్ అవుతున్న సమయంలోనే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ అసలు ఏమాత్రం ఆగిపోలేదు అనే త్వరలోనే ఇది సరైన ట్రాక్‌లో ముందుకు సాగుతుంది అని ఒక మాటలోనే తేల్చేశారు. ఇక ఈ యాక్షన్ త్రిల్లింగ్ సినిమా తప్పకుండా సంక్రాంతికి తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తామని చెప్పారు. అంతేకాకుండా ఒకవేళ అప్పుడు కుదరకపోతే సినిమాను వీలైనంత త్వరగా సమ్మర్లో అయినా విడుదల చేస్తామని నిర్మాత ఒక వివరణ అయితే ఇచ్చారు. మొత్తానికి ఉస్తాద్ భగత్ సింగ్ ఫ్యాన్స్ కు అయితే గుడ్ న్యూస్ వచ్చినట్లు అయింది. ఇక ఈ సినిమాలో పొలిటికల్ సెటైర్స్ చాలా పవర్ఫుల్ గా ఉండబోతున్నాయి అని ఇటీవల హరీష్ శంకర్ కూడా ఒక హింట్ అయితే ఇచ్చాడు. ఇక హరీష్ శంకర్ కూడా పవన్ కళ్యాణ్ తో సినిమాను తొందరగా పూర్తి చేయాలని అనుకుంటున్నాడు. ఇటీవల ప్రత్యేకంగా వెళ్లి పవన్ కళ్యాణ్ తో మాట్లాడిన హరీష్ శంకర్ ఒక ఎ÷-లాన్ గురించి కూడా చెప్పాడట. వారాహి యాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సినిమా షూటింగ్ పూర్తి చేద్దామని ముందు ఒక కీలకమైన షెడ్యూల్ కోసం మాత్రం పది రోజుల డేట్స్ ఇస్తే చాలు అని హరీష్ శంకర్ చాలా సింపుల్ ఎ÷-లాన్ గురించి చెప్పాడట.



# హాలీవుడ్ ఎంటీ ఇస్తోన్న ఆలియా భట్

బాలీవుడ్ లో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది అలియా భట్. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'ఆర్ఆర్ఆర్' చిత్రం ద్వారా అలియా తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. ఈ చిత్రంలో సీత పాత్రలో నటించి మెప్పించింది. ఇప్పుడు హాలీవుడ్లో తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉంది. స్పై యాక్షన్ థ్రిల్లర్ 'హార్ట్ ఆఫ్ స్టోన్' చిత్రం ద్వారా హాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. ఈ సినిమాలో మొదటిసారి ప్రతినాయక ఛాయలున్న పాత్రలో కనిపించబోతోంది. ఈ సినిమా ఆగస్టు 11న విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా అలియా భట్ తన సహ నటులు గాల్ గడోట్, జేమీ డోర్నన్ తో కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా హాలీవుడ్ నటి గాల్‌కు తెలుగు నేర్పించే ప్రయత్నం చేసింది. 'అందరికీ నమస్కారం.. మీకు నా ముద్దులు' అని పలకమంది. ఆ పదాలను గాల్ అతికష్టంమీద పలికే ప్రయత్నం చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. టామ్ హార్పర్ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రముఖ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ద్వారా ఆగస్టు 11న విడుదలవుతోంది. ఇంగ్లీష్, తెలుగుతోపాటు ఇతర భారతీయ భాషల్లోనూ నెట్ ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది.



# ఖుషి ప్రమోషన్స్‌లో పాల్గొననున్న సమంత

విజయ్ దేవరకొండ, సమంత జంటగా శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందిన 'ఖుషి' చిత్రం సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. చాలా నెలల క్రితమే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉన్నా కూడా సమంత అనారోగ్య కారణాల వల్ల షూటింగ్ ఆలస్యం అయింది. విడుదలకు ఇన్నాళ్ల సమయం పట్టింది. సినిమా విడుదల విషయంలో ఎలాంటి డౌట్ లేదు.. కానీ సినిమా విడుదల సమయంలో ప్రమోషన్స్ కి సమంత హాజరు అయ్యేనా లేదా అనేది గత కొన్ని రోజులుగా సస్పెన్స్ గా ఉంది.



ఎందుకంటే సమంత ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకుంటున్నట్లుగా ప్రకటించింది. అంతే కాకుండా విదేశాల్లో సమంత చికిత్స నిమిత్తం వెళ్లబోతుందనే వార్తలు వస్తున్నాయి. 'ఖుషి' సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో సమంత పాల్గొనే అవకాశాలు లేవని అంతా భావించారు. కానీ తాజాగా బాలి నుంచి చెన్నైకి సమంత వచ్చేసింది. ఇటీవల తన తల్లిదండ్రుల వద్ద మరియు చిన్మయి ఇంటి వద్ద సందడి చేసింది. అంతే కాకుండా తన సోషల్ మీడియా అకౌంట్స్ లో ఖుషి సినిమా పోస్టర్ ను షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. షూటింగ్ లకు హాజరు అవ్వకున్నా కూడా సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో అయినా సమంత పాల్గొనే అవకాశాలు ఉన్నాయి అనిపిస్తుంది. ఖుషి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం హైదరాబాద్ వచ్చి ఒకటి రెండు ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు అన్నట్లుగా ఖుషి యూనిట్ సభ్యులు మాట్లాడుకుంటున్నారు. సమంత ఖుషి ప్రమోషన్స్ లోనే కాకుండా సిటాడెల్ ప్రమోషన్స్ లో కూడా పాల్గొనే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. మొత్తానికి సమంత ఖుషి సినిమా విడుదల ముందు విదేశాల నుండి రావడం పట్ల ఖుషి మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు బయోమెట్రిక్ తప్పనిసరి చేయాలి

- సమయ పాలన పాటించని అధికారులు, సిబ్బంది
- అధికార యంత్రాంగం నిర్లక్ష్యంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- ప్రజల పన్నులనే జీతాలుగా తీసుకుంటూ ఫేలవంగా సేవలు
- ప్రభుత్వ కార్యాలయాలలో సేవలపై ప్రజల విముఖత

(తేజ వ్యాస్ బెస్త-ప్రశ్న న్యూస్ బ్యూరో)





రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ ను ఏర్పాటు చేయాలని సివిల్ సొసైటీలు డిమాండ్ చేస్తున్నాయి. అత్యధిక శాతం అధికారులు, సిబ్బందిలో ఇంకా విధుల పట్ల నిర్లక్ష్యం వీడలేదని అభిప్రాయపడుతున్నాయి.

ఉదయం 11 గంటలు గడవందే ఆఫీసు మెట్లు ఎక్కని అధికారులు ఎందరో, సాయంత్రం 5 కాక ముందే వ్యక్తిగత పనుల మీదో, లేదా వేరే పనుల కోసం కార్యాలయం దాటి వెళ్లిపోయి మరుసటి రోజు వాళ్లకు నచ్చిన సమయంలో కనిపించే ప్రభుత్వ సిబ్బంది ఎందరో. మధ్యలో ఫోన్లో ముచ్చట్లు గేమ్స్, లంచ్, స్నాక్స్, టీ బ్రేక్ లాంటివి ఎన్నో. ఇన్ని సౌలభ్యాలు ఉన్నప్పటికీ ప్రజలకు ప్రభుత్వం తరఫున నాణ్యమైన పౌర సేవలు అందట్లేదని వాస్తవ నిజమని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కచ్చితంగా 8గంటలు పని చేయాలి కానీ ప్రభుత్వం 8గంటల పని ఉద్యోగులకు కేటాయించకపోవడంతో ఇలాంటి సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. పని తక్కువ కాలక్షేపం ఎక్కువగా మారింది ప్రభుత్వ కార్యాలయాలలోని పరిస్థితి.

ప్రజలు గవర్నమెంట్ ఆఫీసుల చుట్టూ ఇప్పటికీ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా పనులు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తమ చెమటను పన్నుల రూపంలో ప్రభుత్వానికి కడుతున్న డబ్బును లక్షలాది రూపాయలను జీతాలుగా తీసుకుంటున్న ప్రజా సేవకులు (ప్రభుత్వ ఉద్యోగులు) పౌరులకు నాణ్యమైన సేవలు ఎందుకు అందించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మానవత్వంతో మసులుకోవాలని, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవల్లో నిర్లక్ష్యం ఎట్టిపరిస్థితుల్లోనూ చూపించకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కావాల్సిన ప్రభుత్వ గుర్తింపు పత్రం కోసం మీసేవ, ఈసేవలో పెద్దగా ఇబ్బందులు లేకుండానే జనం అప్లై చేసుకుంటారు. కానీ తీరా అప్లై చేశాక ఆ సర్టిఫికేట్ వచ్చేందుకు ఎన్ని రోజులు పడుతుందో, అసలు వస్తుందో రాదో ప్రజలకు తెలియని దుస్థితి. ప్రభుత్వం ఫలానా పనికి ఫలానా నిర్దిష్ట గడువు విధించినా అధికారులు అవేమీ అసలు పట్టించుకోవట్లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే అంతే వాళ్లకు కావాల్సన సేవలు
ఆగిపోవడంతో పాటు వాళ్లకు పగటి చుక్కలు చూపిస్తారు మన ప్రభుత్వ అధికారులు. చాలా కార్యాలయాలలో సమయానికి రాకపోవడం, చెయ్యి తడపందే పనిచేయకపోవడం జరుగుతున్న ఇటు పాలకులలో కానీ అటు ఉన్నత అధికారుల్లో స్పందన లేకపోవడం వ్యవస్థలో మార్పులు తీసుకురావాలన్న ఏమాత్రం చిత్తశుద్ధి లేకపోవడంతో పాలన పూర్తిగా పడకేసింది.

**తీరు మార్చుకోవాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు :**

1. తహసీల్దార్ కార్యాలయం
2. ఎంపీడీఓ ఆఫీస్
3. పదో తరగతి బోర్డు
4. ఇంటర్ బోర్డ్
5. సాంకేతిక విద్య బోర్డ్
6. విశ్వవిద్యాలయాలు (వర్సిటీలు)
7. ఎంఈఓ, డీఈఓ కార్యాలయాలు
8. కరెంట్ ఆఫీసులు
9. పోలీస్ శాఖ
10. వైద్య ఆరోగ్య శాఖ
11. స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలు
12. మున్సిపాలిటీలు, నగర, గ్రామ పంచాయతీలు

**ఈ సాకులు ప్రజలకెందుకు :**

1. మేం పని చేస్తున్నాం
2. మేమేం ఖాళీగా లేం
3. మాకు చాలా పనుంది
4. మీ పని ఒక్కటే ఉందా మాకు
5. టీ, టిఫిన్, స్నాక్స్ బ్రేక్ కు ఎక్కువ సమయం
6. పని వేళల్లో సెల్ ఫోన్ ముచ్చట్లు
7. ఆఫీస్ వేళల్లో తోటి సిబ్బందితో కాలయాపన
8. ఉదాసీనత, నిర్లక్ష్య వైఖరి
9. ప్రజలతో అమర్యాదకరంగా ప్రవర్తిచడం
10. రేపు రాపో, మాపు రాపో, ఎల్లుండి రాపో
11. మా ఆఫీసులో ప్రింటర్ పనిచేయట్లేదు
12. ఆఫీస్ సిబ్బంది లేరు
13. సారు/ మేడమ్ లీవ్ లో ఉన్నారు
14. కార్యాలయంలో తగినంత స్టాఫ్ లేరు
15. మాపైనే పని ఒత్తిడి ఉంది, 15 రోజులకు రాపో

ఇలా తరచుగా గవర్నమెంట్ ఆఫీసుకు వెళ్తే ప్రజలందరూ వినే మాటలే. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేకపోతోంది. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రజలెందుకు నష్టపోవాలి.
ప్రజల సమయం ఎందుకు వృధా కావాలి. సర్కారు ఆఫీసుల చుట్టూ తిరిగితే ఆయా పౌరులకు ఫుడ్ ఎవరు పెట్టాలి. లీవ్ పెట్టో, సుదూర ప్రాంతాల నుంచి పలు మార్లు సర్కారు అధికారుల చుట్టే కాళ్లు అరిగేలా తిరగడం మినహా ప్రజలకేం పని ఉండదా.? ఈ విషయాలను ఇంకెప్పుడు తెలుసుకుంటారు పాలకులు, అధికార యంత్రాంగం,
ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యత పెంచుకోవాలి.

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) భారత ప్రభుత్వ కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఢిల్లీలో వారి కార్యాలయంలో కలిశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో జరుగుతున్నటువంటి జాప్యం వల్ల ఉప్పల్ ప్రజలు పడుతున్న పాట్లు ఇక్కట్లను వారి దృష్టికి తీసుకెళ్లారు. రహదారి మరమ్మత్తుకు కేంద్రం నేరుగా రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇచ్చినా కూడా పనులు చేయడంలో కావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. గాయత్రి కన్స్ట్రక్షన్స్ వల్ల అనేక రకాల ఇబ్బందులు ఎదురయ్యాయి అన్న విషయాన్ని కూడా తెలియజేశారు .రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణలో భవన యజమానులకు నష్టపరిహారం మూడు రకాలుగా పరిహారము చెల్లించారని ఒకే ప్రాజెక్టు పరిధిలో ఈ రకమైన చెల్లింపుల అని కేంద్ర మంత్రి ఆశ్చర్యపోయారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర నిధులతో అనేక రోడ్ల నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతుంటే ఈ ఉప్పల్ కారిడార్ పనులకు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తూ, జిహెచ్ఎంసి అధికారులు కూడా పైపులైన్లు ,ఎలక్ట్రిక్ స్తంభాలు, మార్చకుండా జాప్యం చేస్తున్నారు అని వివరించారు. కేంద్రమంత్రి ఈ విషయంపై స్పందిస్తూ ఈ పనులు వేగవంతంగా జరిగే విధంగా చీఫ్ ఇంజనీర్ జాతీయా రహదారులని తెలంగాణ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదిక మీద పనులు జరిగే విధంగా చూడాలని ఆదేశించారు.

## గల్లీ గల్లీకి పుట్టగొడుగుల్లా "టీ పాయింట్లు"

- కల్తీ పాలు, టీ పాడితో పొంచి ప్రమాదం
- ఎక్కువసార్లు తీసుకుంటే అనారోగ్యం తప్పదు
- ప్రభుత్వ అనుమతి లేని టీ పాయింట్లు
- రోడ్లను ఫూట్ పాత్ ల ను కబ్జా చేస్తున్న టీ పాయింట్లు
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు

(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)



ఎక్కడపడితే అక్కడ టీ పాయింట్లు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి. నకిలీ పాలు నకిలీ టీ పౌడర్ ఉపయోగిస్తూ ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రతి వీధికి 10, 15 చొప్పున టీ పాయింట్లు ఏర్పడుతున్నాయి. చాలా మందికి నిద్ర లేవగానే కాస్తంత టీ తాగితే కానీ తెల్లారదు. సమయానికి ఇంట్లో లేకుంటే బయటైనా సరే సింగిల్ ఛాయ్ పడాల్సిందే. వేడివేడిగా నాలుగు చుక్కలు గొంతులోకి దిగితేగానీ బద్ధకం వదలదు మరికొంతమంది ఎంత దూరమైనా అలవాటైన చోటకే వెళుతుంటారు. ఇక నుంచి బయట దుకాణాల్లో టీ తాగాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచించాల్సిందే. మనం తాగే టీ నీళ్లు ఆవిరితోపాటు వేడివేడిగా విషం కక్కుతున్నాయి. ఒకసారి వాడిన టీ పొడి వ్యర్థాలతో పాటు ప్రమాదకరమైన రసాయనాలను అందులో కలిపి జనం గొంతుల్లోకి దించుతున్నారు.చిక్కగా, రుచిగా కల్తీ టీఇన్నాళ్లూ పాలు నీళ్లూ ఆహార పదార్థాలకే పరిమితమైన నకిలీ మాఫియా ఇప్పుడు లక్షల్లో వ్యాపారం జరిగే టీ పొడి మీద కన్నేసింది. కల్తీ టీ పొడిని క్వింటాళ్లకు క్వింటాళ్ల తయారు చేసి టీ దుకాణాలకు సరఫరా చేస్తున్న తీరు జలదరింపు కలిగిస్తోంది. మరింత చిక్కగా, రుచిగా ఉండే ఈ కల్తీ టీ పొడికి అలవాటుపడ్డ వినియోగదారులు పదేపదే అక్కడకే వెళ్తున్నారు. ఒకటికి రెండు సార్లు తాగి ఆస్వాదిస్తున్నారు. దీని వెనకాల కల్తీని ఎవరూ గుర్తించలేనంతగా రూపొందిస్తున్న నకిలీ మాఫియా ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ సొమ్ము చేసుకుంటోంది.టీ అనారోగ్యానికి " దారి తీస్తున్న విషయం తెలియని అమాయక ప్రజలు తాము ఎందుకు అనారోగ్యానికి




గురయ్యామో తెలియకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైన ఫుడ్ ఇన్స్పెక్టర్లు, ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు దీనిపై విచారణ జరిపి ప్రజల ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. ప్రజలు కూడా ఇష్టారాజ్యంగా టీ లు తాగి తమ ఆరోగ్యాన్ని ఖరాబ్ చేసుకోకుండా జాగ్రత్త వహించాలని కోరుకుందాం.

# ప్రభుత్వ స్థలాలు స్వాహా..



- యాప్రాల్ సర్వే నెంబర్ 171 లో దర్జాగా కబ్జాలు - మామూళ్ల తో ప్రేక్షక పాత్రలో అధికారులు
- సర్వే చేసినా కావాలని గుర్తించని హద్దులు - కబ్జా రాయుళ్ల చేతిలో కీలుబొమ్మలుగా అధికారులు
- ప్రభుత్వ భూములను కాపాడడంలో పూర్తిగా విఫలమవుతున్న పాలకులు



మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో పాలన పడిచేసిందా.? ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కబ్జాలతో చెరువులు, కుంటలు కనుమరుగయిపోయి, కుదించుకుపోయినా, అధికార యంత్రాంగంలో మాత్రం కనీస చలనం కనిపించడం లేదు. వివిధ శాఖల అధికారుల సమన్వయ లోపంలో కొట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు స్వాహా చేస్తున్నారు అక్రమార్కులు. ప్రజా ప్రతినిధులు, అధికారుల అండదండలతోనే ప్రభుత్వ స్థలాలు మయమైతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అల్వాల్ మండల పరిధిలోని యాప్రాల్ సర్వే నెంబర్ 171 లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు వెలస్తున్నాయి. మరోవైపు బండబావి కుంటను కబ్జారాయుళ్ళ




యంధేచ్చగా పూడ్చుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూకబ్జాదారులు, రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని దర్జాగా కుంటను పూడ్చేస్తున్నారు. ఇబ్బడి ముబ్బడిగా టిప్పర్ల ద్వార బండరాళ్లను, మట్టికుప్పలను తీసుకొచ్చి రోడ్లుకు పక్కనే వేయడంలో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడి రోడ్డు పక్కనే చెత్త, మట్టిని పోయడంతో కాలనీవాసులు , ఇటువైపునుంచి వెళ్లే వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. రెవిన్యూ అధికారులు సర్వే చేసి గోడలపై మార్కు చేసినా గుర్తులను తొలగించడంలో అంతర్యమేమిటని స్థానికులు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు చేస్తున్న కట్రలో బాగంగానే అధికారులు పెట్టిన గుర్తులను కబ్జారాయుళ్లు తొలగిస్తున్నారని స్థానికులు ఆరొపిస్తున్నారు. సర్వేనెంబర్ 171 లో 8-17 ఎనిమిది ఎకరాల పదిహేడు గుంటల ప్రభుత్వ స్థలం ఉంది. అయితే అధికారులు ఇక్కడి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి తగిన హద్దులు ఏర్పాటు చేయాలని స్థానికులు, సీపీఐ నేతలు అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రము పట్టించుకోవటం లేదు.
దీంతో ఇదే అదనుగా బావించిన కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యారులు అక్రమ కబ్జాలు చేసి బహుళ అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్న మామూలు తీసుకొని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే నిర్వహించిన అధికారులు ఏర్పాటు చేసిన గుర్తులను ఉల్లఘించి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్తే చర్యలు తీసుకోకుండా అక్రమార్కులతో చేతులు కలిపి ఉచిత సలహాలిచ్చి ప్రొత్సహిస్తున్నారని పలు ఆరొపనలున్నారు. ఇందుకు అధికారులు గోడసై గుర్తించిన 13 నెంబరు 6.1 మీటర్లుగా గుర్తించి నెంబరును నేడు కనిపించకుండ చేయడమే ఇందుకు నిదర్శనం.

### రోడ్డును అడ్డగించి..

నిర్మాణపనులు జరుగుతున్న సమయంలో ఇక్కడి నుంచి వచ్చిపోయే దారిని దర్జాగా కర్రలతో మూసేసి నిర్మాణపనులు చేపట్టడంతో వాహనదారులు, కాలనీవాసుల రాకపొకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీనిపై స్థానిక పోలీసులు స్పందించి రోడ్డును బంద్ చేయకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

### కబ్జాలను తొలగించి కంచె వేయాలి- సీపీఐ

యాప్రాల్ సర్వేనెంబరు 171 బండబాయికుంట స్థలాన్ని గుర్తించి కంచెవేయాలని పలుమార్లు సీపీఐ ఆధ్వర్యంలో ధర్నాలు వినతి పత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్. ఆర్డీఓ, తహసిల్దార్ తో పాటు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావుకు సీపీఐ నాయకులు వినతి పత్రాలను అందజేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ భూమల పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588